ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, మార్చి 20, 2026 | సంపుటి - 22 | సంచిక 172 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఉగాది రోజు రికార్డుస్థాయిలో బంగారం పతనం

### రూ.7 వేలకుపైగా తగ్గిన ధర..

### తులం ఎంతంటే..

బంగారం, వెండి ధరలు రోజు రోజుకు భారీగా పతనం అవుతున్నాయి. రికార్డు స్థాయిలో దిగి వస్తున్నాయి. ఒకప్పుడు తులం బంగారం ధర రూ.2 లక్షల వరకు వెళ్లగా..ఇప్పుడు రికార్డ్ స్థాయిలో తగ్గింపుతో నమోదవుతోంది. అలాగే వెండి కూడా కిలోకు ఏకంగా 4 లక్షలకు వెళ్లగా ఇప్పుడు భారీ స్థాయిలో దిగి వస్తోంది. మార్చి 19న రికార్డు స్థాయిలో ధర తగ్గింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై ఏకంగా 7,140 రూపాయలు తగ్గింది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాములపై 6500 రూపాయల వరకు దిగి వచ్చింది.

7



## పూర్తిస్థాయిలో పంట నష్టాన్ని లెక్కించాలి

### అధికారులకు సీఎం కీలక ఆదేశాలు



**అమరావతి:** ఏపీలో అకాల వర్షాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (CM Chandra babu Naidu) ఈరోజు(గురువారం) సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. పంట నష్టంపై అధికారులు ప్రాథమిక అంచనాలు వెల్లడించారు. అకాల వర్షాలతో 1,215 హెక్టార్లలో పంట నష్టం జరిగిందని తెలిపారు. ఆరు జిల్లాల్లోని 16 మండలాలపై వర్షం అధిక ప్రభావం చూపుతోందని అధికారులు అన్నారు. మరో 267 హెక్టార్లలోని ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయన్నారు. పూర్తిస్థాయిలో పంటనష్టాన్ని వెంటనే లెక్కించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో అన్నదాతలు అధైర్యపడవద్దని, అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా కల్పించారు.

# రాష్ట్రం సిగలో మరో మణిహారం

- 22న నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం
- రైతన్నలకు అంకితం చేయనున్న సీఎం రేవంత్
- అదే రోజున ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ దగ్గర 80 కోట్లతో నిర్మించే నైరీ యూనిట్‌కి శంకుస్థాపన



**హైదరాబాద్,మార్చి18(నినాదం):** రాష్ట్ర సిగలో మరో మణిహారంగా నిలిచే నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఈ నెల 22న ఘనంగా ప్రారంభంకానుంది. ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్, మండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇలా ప్రజా ప్రతినిధులందరికీ ఆహ్వానాలు అందజేసినట్టు తెలిపారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రభుత్వం నిర్వహించే రైతు ఉత్సవాల కోసం నర్మెట్ట కర్మాగార ప్రాంతం ముస్తాబు అవుతోంది. ఉగాది పర్వదినాన సాయంత్రం 4 గంటలకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ప్రదర్శనశాలలను ప్రారంభించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖల విభాగాలు, విశ్వవిద్యాలయాలు, బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్ కంపెనీలు మరియు ప్రైవేట్ సంస్థలు తమ ఆధునిక సాంకేతికతలు, సేవలు, అవకాశాలను రైతులకు పరిచయం చేశాయి. రైతు ఉత్సవం ఈ నెల 22 వరకు కొనసాగుతుంది. ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖ శాస్త్రవేత్తలు, అనుబంధ శాఖల అధికారులు, అవార్డు గ్రహీతలు,అభ్యుదయ రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. నెల 22న సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించి రైతన్నలకు అంకితం చేయనున్నారు. అదే రోజున ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ దగ్గర 80 కోట్లతో నిర్మించే నైరీ యూనిట్ కి శంకుస్థాపన కూడా చేయనున్నారు.

## హరీశ్‌రావుతో ఆయిల్ పామ్ సాగు చేయించే బాధ్యత నాది

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2



**సిద్దిపేట, నినాదం:** ఉగాది పండుగ అంటేనే రైతు పండగ అని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. దేశంలోనే అధికంగా వరి తెలంగాణలోనే సాగవుతోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల వరిధాన్యం కొనమని స్పష్టంగా చెబుతోందని, కావున రైతన్నలు ఇతర పంటలపై దృష్టి సారించాలని సూచించారు. ఈరోజు(శుక్రవారం) నంగునూర్ మండలం నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వద్ద రైతుమేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. ఆయిల్ పామ్ రాష్ట్ర రైతుల గుండె చప్పుడని ఉద్ఘాటించారు. 45ఏళ్లుగా ఆయిల్ పామ్ కోసం అహర్నిశలు కృషి చేశానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ▸▸ 2లో..



### అల్పపీడన ప్రభావంతో

## ఏపిలో వర్షాలు

**విశాఖపట్నం, నినాదం:** అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని విశాఖపట్నం వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఏపీలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించారు. విశాఖపట్నం కేంద్రంగా గల్ఫ్ ఆఫ్ మన్నార్ నుంచి దక్షిణ అంతర కర్ణాటక మీదుగా తమిళనాడు వరకు అల్పపీడన ద్రోణి కొనసాగుతోందని తెలిపారు. వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులతో ఆగ్నేయ, నైరుతి దిశల నుంచి గాలులు బలంగా వీస్తాయని చెప్పుకొచ్చారు.

2

## గుజరాత్ సబర్మతి తరహాలో మూసీని ప్రక్షాళన చేయాలి

- కాంగ్రెస్ సర్కార్‌పై బండి సంజయ్ తీవ్ర విమర్శలు
- రైతు భరోసా బకాయిలు, అసెంబ్లీ వ్యవహారాలు, మూసీ ప్రక్షాళనపై ప్రశ్నలు
- ఉగాది వేడుకల్లో పాల్గొన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్, మార్చి 19(నినాదం) :**



కరీంనగర్‌లో ఉగాది వేడుకల్లో పాల్గొన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టిన ఆయన, ఆ భాష ప్రజలకు అసహ్యంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతలను పక్కనబెట్టి సీఎం పదవి సాధించారని ఆరోపిస్తూ, అసమ్మతి వ్యక్తం చేసే నేతలకు హెచ్చరికల మాదిరిగా మాట్లాడుతున్నారని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలపై బీఆర్ఎస్ ప్రశ్నించడం లేదని, అదే విధంగా బీఆర్ఎస్ అవినీతి అంశాలపై కాంగ్రెస్ చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అసెంబ్లీలో వందేమాతరం గేయాన్ని కొంతమంది సభ్యులు బహిష్కరించిన ఘటనపై కూడా ఆయన స్పందించారు. ఇది జాతీయ గేయాన్ని అవమానించడం అని పేర్కొంటూ, స్పీకర్ తక్షణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రభుత్వం, మంత్రులు స్పందించకపోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని చెప్పారు.

రైతు భరోసా పథకం అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించిన బండి సంజయ్, రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు వేల కోట్ల రూపాయల బకాయిలు ఉన్నాయని తెలిపారు. ఇప్పటివరకు చెల్లించాల్సిన మొత్తంలో పెద్ద భాగం ఇంకా బాకీగా ఉందని, తక్షణమే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతులు తమకు రావాల్సిన హక్కులను కోరాలని పిలుపునిచ్చారు. మూసీ నది ప్రక్షాళనకు తమ పార్టీ వ్యతిరేకం కాదని, అయితే పేదల ఇళ్లను కూల్చడం అంగీకరించబోదని స్పష్టం చేశారు. పునరావాసం, మౌలిక సదుపాయాలు పూర్తిగా కల్పించిన తర్వాతే ప్రక్షాళన చేపట్టాలని సూచించారు. గుజరాత్‌లోని సబర్మతి నది నమూనాను అనుసరించాలని పేర్కొన్నారు. మొత్తంగా రాష్ట్రంలో పాలన సరిగా లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని బండి సంజయ్ ఆరోపించారు.ఈ కార్యక్రమంలో డ్యూపుటి మేయర్ సునీల్ రావు, పార్లమెంట్ ఇంచార్జి ప్రవీణ్ రావు, కార్పొరేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విప్‌ల నియామకం

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..



**హైదరాబాద్, నినాదం:** తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. శాసనసభ , శాసనమండలి రెండింటిలోనూ సమన్వయం కోసం ప్రభుత్వ విప్‌లను నియమిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (CS) కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.

**శాసనసభ విప్‌ల నియామకం..**

అసెంబ్లీలో ప్రభుత్వం తరపున గొంతుక వినిపించేందుకు, ఎమ్మెల్యేలను ఏకం చేసేందుకు ముగ్గురు సీనియర్ నాయకులను విప్‌లుగా రేవంత్‌రెడ్డి సర్కార్ నియమించింది. వీరిలో వేముల వీరేశం (నకిరేకల్ ఎమ్మెల్యే), విజయ రమణారావు (పెద్దపల్లి ఎమ్మెల్యే), యెన్నం శ్రీనివాస్ రెడ్డి (మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే) ఉన్నారు.

వివరాలు 2

## పరాభవం మన దేశానికి కాదు..

### దేశద్రోహులకు మాత్రమే



**హైదరాబాద్, నినాదం:** జీవితం షడ్రుచుల సమ్మేళనమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఐక్యతతోనే సవాళ్లను జయించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో 'పరాభవ నామ సంవత్సర' ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణులు పంచాంగం వినిపించారు. రాష్ట్ర ప్రజలకు, తెలుగు వారందరికీ కిషన్‌రెడ్డి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. పరాభవ నామ సంవత్సరంలో 'పరాభవం' అనే పదం మన దేశానికి కానీ, మన ప్రజలకు కానీ వర్తించదని కిషన్‌రెడ్డి తెలిపారు.

### నేడు కాంగ్రెస్ అధికారంలో ఉంది..

## రేపు జాగృతి అధికారంలోకి రావచ్చు

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

2



**హైదరాబాద్, నినాదం:** ఈ పరాభవ నామ సంవత్సర ఉగాది అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆకాంక్షించారు. గురువారం హైదరాబాద్ జాగృతి కార్యాలయంలో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి.

### పశ్చిమాసియాలో

## శాంతి స్థాపనకు చొరవ చూపండి

### ప్రపంచ నేతలకు మోడీ విజ్ఞప్తి..!

2

**న్యూఢిల్లీ, నినాదం:** పశ్చిమాసియా యుద్ధం తీవ్రరూపం దాల్చుతున్న వేళ భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ నేతలతో మాట్లాడారు. సౌదీ అరేబియాలోని గ్యాస్ కేంద్రాలపై దాడులతో ప్రపంచ దేశాలకు గ్యాస్ కొరత ఏర్పడనున్న నేపథ్యంలో అందరూ అప్రమత్తం కావాలని మోడీ కోరారు.



### చమురు, గ్యాస్ నిల్వల

## వివరాలు చెప్పండి

### ఆయిల్ కంపెనీలకు కేంద్రం ఆదేశాలు

2

**న్యూఢిల్లీ, నినాదం:** దేశంలోని చమురు, గ్యాస్ కంపెనీల వద్ద ఉన్న చమురు, గ్యాస్ నిల్వలు, ఉత్పత్తి, వినియోగం, దిగుమతులకు సంబంధించిన సమాచారాన్ని ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఆయా కంపెనీలకు ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు దేశంలోని చమురు, గ్యాస్ కంపెనీలకు ఒక నోటిఫికేషన్ ఇచ్చింది.



## కిమ్ ఘన విజయం..

- ఉత్తర కొరియా పార్లమెంట్ ఎన్నికల్లో 99.93 శాతం ఓట్లు కిమ్‌కే

2

**న్యూఢిల్లీ, నినాదం:** ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ అక్కడ మరో సంచలనం సృష్టించాడు. సుప్రీం పీపుల్స్ అసెంబ్లీకి జరిగిన పార్లమెంటరీ ఎన్నికల్లో కిమ్ పార్టీ ఏకంగా 99.93 శాతం ఓట్లతో ఘన విజయం సాధించింది.



## తీవ్ర ఇంధన సంక్షోభంలో పాకిస్థాన్

- 11 రోజులకే ముడిచమురు,
- 9 రోజులకే ఎల్పీజీ..

2

*పొరుగు దేశం పాకిస్థాన్ తీవ్ర ఇంధన సంక్షోభంలో చిక్కుకుంది. దేశంలో కేవలం 11 రోజులకు సరిపడా ముడి చమురు నిల్వలు మాత్రమే ఉండటం ఇంధన భద్రతపై తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మధ్యప్రాచ్యం లో కొనసాగుతున్న ఉద్రిక్తతలు సరఫరా వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఓ నివేదిక వెల్లడించింది.*

## మా స్టయిల్లో గల్ఫ్ యుద్ధాన్ని ముగిస్తాం..!

- ఇరాన్‌పై భారీ స్థాయిలో దాడులు..
- అమెరికా రక్షణ శాఖ సెక్రటరీ పీటె హెగ్‌సేథ్
- హోర్ముజ్ జలసంధిలో 22 భారత నౌకలు..
- ఇండియా తెచ్చేందుకు రంగంలోకి నేవీ
- సౌదీ, ఖతార్‌ల చమురు క్షేత్రాలపై ఇరాన్ దాడులు..

2





## అల్పపీడన ప్రభావంతో ఎపిలో వర్షాలు

దీని ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని తెలిపారు. రాబోయే మూడు రోజుల పాటు వానలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. వర్షాల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. అధికారులకు పలు కీలక సూచనలు చేసింది. ఈ వర్షాల ప్రభావం ముఖ్యంగా అమలాపురం, తణుకు, రాజోలు, భీమవరం, గుడివాడ, గన్నవరం, మచిలీపట్నం, అంబేడ్కర్ కోనసీమ జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా, కష్ణా జిల్లా, నంద్యాల పరిసర ప్రాంతాలు, ఏలూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో అక్కడక్కడా ఈదురుగాలులతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. నూజివీడు ప్రాంతంలో ఇప్పటికే ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ వర్షాలు వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపించనున్నాయి. ఏలూరు జిల్లా, పరిసర ప్రాంతాల్లో సుమారు 35,000 హెక్టార్లలో మామిడి పంట సాగులో ఉంది. ప్రస్తుతం ఈదురుగాలుల కారణంగా మామిడి పూత రాలిపోతోంది. మామిడి పిందెలు నేలపై పడిపోతున్నాయని, దీనివల్ల పంట దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. వర్షాల నేపథ్యంలో వాతావరణ శాఖ అధికారులు ప్రజలకు కొన్ని సూచనలు జారీ చేశారు. ఉరుములు, మెరుపుల సమయంలో బయటకు వెళ్లవద్దని తెలిపారు. చెట్ల కింద నిలబడవద్దని సూచించారు. ప్రయాణాల సమయంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

## పరాభవం మన దేశానికి కాదు..

ఈ పరాభవం కేవలం మన దేశ ఎదుగుదలను ఓర్వలేని శత్రువులకు, దేశద్రోహులకు మాత్రమేననే విషయం మనం గుర్తించాలని అన్నారు. భారతదేశం పుణ్యభూమి, పవిత్రమైన దేశమని చెప్పుకొచ్చారు. ఈ నూతన సంవత్సరం మనందరికీ శుభ ఫలితాలనే అందించబోతోందని అన్నారు. పండితులు వివరించిన పంచాంగం ప్రకారం.. ఈ ఏడాది దేశానికి ఎంతో మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు పుష్కలంగా పండుతాయని వివరించారు. ప్రజలందరూ ఎలాంటి సమస్యలు లేకుండా సుఖసంతోషాలతో జీవించబోతున్నారన్నారు. ఒకవేళ ఏవైనా సవాళ్లు ఎదురైనా, వాటిని సమర్థవంతంగా అధిగమించే శక్తి మనకు ఉందని తెలిపారు.



పలు దేశాలు శాంతిభద్రతల సమస్యలతో సతమతం..

ప్రపంచంలోని అనేక దేశాలు నేడు యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాలు, శాంతిభద్రతల సమస్యలతో సతమతమవుతున్నాయని కిషన్‌రెడ్డి అన్నారు. కానీ, భారతదేశం మాత్రం ప్రధానమంత్రి నరేంద్రమోదీ శక్తిమంతమైన నాయకత్వంలో అభివృద్ధి పథంలో నిరంతరం దూసుకుపోతోందని చెప్పుకొచ్చారు. దేశ ప్రజలు ఐక్యంగా నిలబడి, ఏ సమస్యనైనా ఎదుర్కొనే ఆత్మవిశ్వాసంతో ఉన్నారని.. ఇది మనందరికీ గర్వకారణమని తెలిపారు. ఉగాది పచ్చడిలోని షడ్రుచులు మన జీవితానికి ప్రతీక అన్నారు.

అవన్నీ కలగలిసి ఉండటమే జీవితం..

సుఖదు:ఖాలు, కష్టనష్టాలు అన్నీ కలగలిసి ఉండటమే జీవితమని కిషన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. వాటన్నింటినీ ఐక్యతతో, సహనంతో ఎదుర్కోవడమే ఉగాది మనకు ఇచ్చే గొప్ప సందేశమని తెలిపారు. ఈ కొత్త సంవత్సరంలో భారతదేశానికి మరింత అభివృద్ధి, శాంతి, సుభిక్షం కలగాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తీవ్ర ఇంధన సంక్షోభంలో పాకిస్థాన్

పొరుగు దేశం పాకిస్థాన్ తీవ్ర ఇంధన సంక్షోభంలో చిక్కుకుంది. దేశంలో కేవలం 11 రోజులకు సరిపడా ముడిచమురు నిల్వలు మాత్రమే ఉండటం ఇంధన భద్రతపై తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మధ్యప్రాచ్యం లో కొనసాగుతున్న ఉద్రిక్తతలు సరఫరా వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని ఓ నివేదిక వెల్లడించింది. పెట్రోలియంపై ఏర్పాటైన సెనేట్ స్టాండింగ్ కమిటీకి అధికారులు ఈ వివరాలు అందించారు. దేశంలో ప్రస్తుతం 21 రోజులకు సరిపడా డీజిల్, 27 రోజులకు పెట్రోల్, 9 రోజులకు ఎల్పీజీ, 14 రోజులకు విమాన ఇంధనం నిల్వలు ఉన్నాయని పెట్రోలియం కార్యదర్శి తెలిపారు.



పాకిస్థాన్ తన పెట్రోలియం అవసరాల్లో దాదాపు 70 శాతం మధ్యప్రాచ్యం నుంచే దిగుమతి చేసుకుంటోంది. తాజా ఘర్షణల కారణంగా కీలకమైన నౌకా మార్గాలు దెబ్బతిన్నాయి. ఎర్ర సముద్రం మీదుగా సరుకు రవాణాకు గతంలో 4-5 రోజులు పట్టగా, ఇప్పుడు 12 రోజులు పడుతోంది. మరోవైపు పాకిస్థాన్‌లో గ్యాస్ సంక్షోభం కూడా పొంచి ఉంది. ఏప్రిల్ 14 తర్వాత దేశంలో తీవ్రమైన ద్రవీకృత సహజ వాయువు (LNG) కొరత ఏర్పడుతుందని అధికారులు హెచ్చరించారు. మార్చిలో రావాల్సిన ఎనిమిది ఎల్ఎన్‌జీ కార్గోలలో కేవలం రెండే పాకిస్థాన్‌కు చేరాయి. ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు పాక్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. హర్మూజ్ జలసంధి ద్వారా చమురు రవాణాకు అనుమతి కోసం ఇరాన్‌తో చర్చలు జరుపుతున్నది. పరిస్థితిని సమీక్షించేందుకు ప్రభుత్వం ప్రతిరోజూ ఇంధన నిల్వలపై సమీక్ష నిర్వహిస్తున్నది. ప్రస్తుతానికి మార్చి నెలకు సరిపడా నిల్వలు ఉన్నాయని, ఏప్రిల్ మధ్య వరకు సరఫరాకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని అధికారులు తెలిపారు.

**నేడు కాంగ్రెస్ అధికారంలో ఉంది..**

## రేపు జాగృతి అధికారంలోకి రావచ్చు

ఈ వేడుకల్లో కవితతోపాటు జాగృతి నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. మన క్యారెక్టర్ సరిచేసుకుంటూ తెలంగాణ సమాజాన్ని ముందుకు తీసుకువెళ్లాలని జాగృతి నేతలకు పిలుపునిచ్చారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది.. రేపు జాగృతి అధికారంలోకి రావొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఉగాది రోజు.. ప్రజా బడ్జెట్‌ను తెలంగాణ జాగృతి ప్రవేశ పెడుతుందన్నారు. శుక్రవారం రూ.3.23 లక్షల కోట్ల బడ్జెట్ తెలంగాణ అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశ పెడుతోందని తెలుస్తుందన్నారు. ఈ బడ్జెట్‌లో విద్య, వైద్యానికి అధికంగా నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి ఆమె సూచించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ జన్మదినం లోపు ఫించన్లు పెంచాలని రేవంత్ ప్రభుత్వానికి స్పష్టం చేశారు. పేదలకు ఇళ్ల నిర్మించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. తెలంగాణ రావడానికి కారణమైన ఉద్యమకారులకు రూ.5 వేల కోట్లు, కౌలు రైతుల కోసం రూ.35 వేల కోట్లు, బీసీల కోసం రూ. 20 వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించాలని ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. పరాభవ అంటే.. ప అంటే పలుకుబడి, రా అంటే రాబడి, భ అంటే భవిష్యత్తు, వ అంటే వర్ధిల్లాలి తెలంగాణ ప్రజలని కల్వకుంట్ల కవిత అభివర్ణించారు. కాలానికి అనుగుణంగా నడిచిన వారే బాగుంటారని కవిత పేర్కొన్నారు.

# మా స్టయిల్లో గల్ఫ్ యుద్ధాన్ని ముగిస్తాం..!

**న్యూఢిల్లీ, నినాదం:**

పశ్చిమాసియా యుద్ధంలో మూడో వారం ఇరాన్‌పై దాడులను మరింత తీవ్రం చేసేందుకు అమెరికా సిద్ధమవుతోంది. సౌదీ అరేబియాలోని అతిపెద్ద గ్యాస్ కేంద్రమైన అరామ్ కోర్‌పై ఇరాన్ దాడికి పాల్పడడంతో ఆగ్రహించిన అమెరికా తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిస్తోంది. ఇరాన్‌పై ఈ రోజు భారీ స్థయిలో దాడులకు పాల్పడుతామని, గల్ఫ్ యుద్ధాన్ని తమదైన స్టయిల్లో ముగిస్తామని అమెరికా రక్షణ శాఖ సెక్రటరీ పీటె హేగ్‌సేథ్ హెచ్చరించారు. ఇజ్రాయేల్‌తో కలిసి ఇరాన్‌పై భీకర దాడులు చేస్తున్న అమెరికా గురువారం నుంచి వ్యూహం మార్చింది. ఇరాన్‌లోని గ్యాస్ కేంద్రాలపై గురి పెట్టింది. ప్రతిచర్యగా సౌదీ అరేబియాలని ప్రపంచంలోనే అతిపెద్దదైన గ్యాస్ కేంద్ర అరామ్ కోర్‌పై ఇరాన్ మెరుపు దాడులు చేసింది. ఇరాన్ చర్యతో కంగుతిన్న అమెరికా గురువారం భారీ స్థాయిలో ఆ దేశంపై దాడులు చేయాలని నిర్ణయించుకుంది. ఈ విషయాన్ని రక్షణ శాఖ సెక్రటరీ పీటె హేగ్‌సేథ్ ఒక ప్రకటనలో తెలిపారు. చనిపోయిన వారిని గౌరవిస్తాం, అనుకున్న పనిని పూర్తి చేస్తాం అని చెప్పిన ఆయన మేము ఈ యుద్ధాన్ని ముగిస్తాం. సైనికుల ప్రాణ త్యాగాలను గౌరవిస్తాం అని యుద్ధంలో అసువులు బాసిన వారి కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

### హోర్ముజ్ జలసంధిలో 22 భారత నౌకలు..

న్యూఢిల్లీ, నినాదం: ప్రస్తుతం ఇరాన్ యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధి వద్ద అనేక దేశాలకు చెందిన నౌకలు చిక్కుకున్న సంగతి తెలిసిందే. అందులో ఇండియాకు చమురు తీసుకొచ్చే 22 నౌకలు ఉన్నాయి. వీటిలో కొన్ని ఇండియావి, ఇంకొన్ని విదేశాలకు చెందినవి. కానీ, అన్నింటి గమ్యం ఇండియానే. ఇటీవల రెండు నౌకలు ఇండియా చేరుకోగా, మిగిలిన 22 నౌకల్ని కూడా ఇండియా తీసుకొచ్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. ఇందుకోసం అవసరమైతే నేవీని కూడా వాడాలని నిర్ణయించింది. ఇప్పట్లో యుద్ధం ఆగే సూచనలు కనిపించకపోవడంతో నేరుగా ఇండియన్ నేవీయే రంగంలోకి దిగబోతుంది. భారత చమురు అవసరాలు తీరాలంటే హోర్ముజ్ జలసంధి వద్ద చిక్కుకున్న నౌకలు ఇండియాకు తిరిగి రావడం చాలా కీలకం. యుద్ధ సంక్షోభం కారణంగా ఆ నౌకల ప్రయాణం కష్టతరంగా మారింది. ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో ఆ నౌకల లొకేషన్‌లను ఇండియా గుర్తించింది. 22 నౌకల్లో 20 నౌకలు చమురు సరఫరాకు సంబంధించినవే. ఇవన్నీ కార్గో షిప్స్. వీటిలో భారీ స్థాయిలో చమురు నిల్వలున్నాయి. ఈ నౌకలన్నింటిలో కలిపి 2.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎల్ఎన్‌జీ, 3.21 లక్షల టన్నుల ఎల్పీజీ, 16.76 లక్షల క్రూడాయిల్ నిల్వలున్నాయి. ఇప్పుడు కేంద్రం వీటిని గుర్తించింది. ఆ తర్వాత ఈ నౌకల తరలింపు ఉంటుంది. వీటికి రక్షణ కూడా అవసరం. ఈ మొత్తం ఆపరేషన్‌కు అనేక వ్యవస్థలు కలిసి పని చేయాలి. పోర్టులు, షిప్పింగ్, జలవనరుల శాఖ, నేవీ ఆపరేషన్స్ విభాగం, పెట్రోలియం, చమురు మంత్రిత్వ శాఖ, సమాచార కేంద్రాలు వంటివి కలిసి పని చేస్తేనే నౌకల్ని ఇండియా తీరానికి చేర్చడం వీలవుతుంది. ఈ నౌకలు అన్నింటిలో కలిపి 611 మంది పని చేస్తున్నారు. మన నౌకలు హోర్ముజ్ జలసంధిలో ముందు వరుసలోనే ఉన్నాయి. ఇటీవలే శివాలిక్, నందా దేవి, జగ్ లాడ్కి వంటి నౌకలు ఇండియాకు చేరుకున్న సంగతి తెలిసిందే. వీటికి కూడా ఇండియన్ నేవీ రక్షణగా నిలిచింది. హోర్ముజ్ వద్ద నిలిచిపోయిన నౌకల్లోని సిబ్బంది కాకుండా.. మొత్తంగా వివిధ విభాగాల్లో, దేశాల్లో పని చేసే భారతీయులు చాలా మందే ఉన్నారు. దాదాపు 23,000 భారతీయ నౌకాయన సిబ్బంది ఎక్కడికక్కడ చిక్కుకుపోయారు. 658 పడవలు ఇంకా చాలా చోట్ల నిలిచిపోయాయి.



### సౌదీ, ఖతార్‌ల కీలక చమురు క్షేత్రాలపై ఇరాన్ దాడులు..

గల్ఫ్ దేశాల చమురు నిల్వ కేంద్రాల్ని లక్ష్యంగా చేసుకుని ఇరాన్ వైమానిక దాడులకు పాల్పడుతోంది. ఇప్పటికే యూఏఈ, ఖతార్‌లోని చమురు నిల్వ కేంద్రాలపై దాడులు చేసిన ఇరాన్ తాజాగా సౌదీ అరేబియాలోని ప్రధాన పట్టణం యన్బులోని రెడ్ సీ పోర్టు వద్ద గల సౌదీ అరాంకో సంస్థకు చెందిన చమురు రిఫైనరీలపై దాడి చేసింది. అయితే, ఈ దాడిలో భారీ నష్టమేమీ కలగలేదని అరాంకో సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఇజ్రాయెల్, అమెరికా దాడులకు ప్రతిగా ఇరాన్.. గల్ఫ్ దేశాలపై దాడికి దిగుతోంది. ముఖ్యంగా అక్కడి చమురు నిల్వ కేంద్రాలు, రిఫైనరీలు లక్ష్యంగా చేసుకుని మిస్సెల్ దాడులకు పాల్పడుతోంది. ఖతార్‌లోని ప్రపంచంలోనే అతిపెద్ద ఎల్ఎన్‌జీ (లిక్విఫైడ్ రిఫైనరీ గ్యాస్) రిఫైనరీ ప్లాంట్ అయిన రస్ లఫ్ఫాన్‌పై దాడి చేసింది. దీంతో ఇక్కడ ఉత్పత్తి నిలిచిపోయింది. ఇప్పటికే హోర్ముజ్ జలసంధి మూసుకుపోయి చమురు రవాణా స్తంభించిన నేపథ్యంలో ఇప్పుడు గల్ఫ్‌లోని చమురు కేంద్రాలపై దాడులు జరగడం ప్రపంచాన్ని మరింత కలవరపెడుతోంది. ముఖ్యంగా గ్యాస్ ఉత్పత్తి తగ్గిపోతే అనేక దేశాలు ఇంకా సంక్షోభాన్ని ఎదుర్కొంటాయి. ఇప్పటికే సరైన చమురు సరఫరా లేకపోవడంతో అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధర బ్యారెల్‌కు 110 డాలర్లకు చేరింది. ఇప్పుడు గల్ఫ్ కేంద్రాలపై దాడులు, అక్కడ చమురు ఉత్పత్తి నిలిచిపోతే ఆయిల్ సరఫరాకు ఇంకా ఇబ్బంది కలుగుతుంది. ఇండియాపైన కూడా ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. మనం 50 శాతం చమురును అంతర్జాతీయ మార్కెట్ల నుంచే కొనుగోలు చేస్తున్నాం. ఖతార్ నుంచి 20 శాతం ఎల్ఎన్‌జీని కొనుగోలు చేస్తున్నాం. అలాంటిది అక్కడి నుంచి ఉత్పత్తి, రవాణా తగ్గిపోతే ఇండియాపై తీవ్ర ప్రభావం పడుతుంది. ముఖ్యంగా పారిశ్రామిక రంగానికి, విద్యుత్ ఉత్పత్తికి ఎదురు దెబ్బ తగులుతుంది. ప్రస్తుతం ఇండియా ప్రతిరోజూ 189 మిలియన్ మెట్రిక్ స్టాండర్డ్ క్యూమిక్ మీటర్స్ (ఎంఎంఎస్‌సీఎండీ) పర్ డే వినియోగిస్తోంది. ఇందులో 97.5 ఎంఎంఎస్‌సీఎండీ మాత్రమే ఇండియాలో ఉత్పత్తి అవుతోంది.

# కిమ్ ఘన విజయం..

ఉత్తర కొరియాకు చెందిన జాతీయ మీడియా కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ (కేసీఎన్ఏ) దీనికి సంబంధించిన వివరాల్ని వెల్లడించింది. ఈ సమాచారం ప్రకారం.. కొరియాలో అతిపెద్ద వ్యవస్థ సుప్రీం పీపుల్స్ అసెంబ్లీ. ఇదే అక్కడ దేశాన్ని పాలించే పార్లమెంటరీ. ఈ నెల 15న ఉత్తర కొరియాలో 15వ అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. ఇందులో కిమ్ పార్టీ అయిన వర్కర్స్ పార్టీ ఇతర పార్టీలతో కలిసి పోటీ చేసింది. ఈ ఎన్నికల్లో కిమ్ కూటమి ఏకంగా 99.93 శాతం ఓట్లు సాధించింది. అంటే పోటీ చేసిన ప్రతి చోటా ఆయన పార్టీయే గెలిచింది. అయితే, 99.97 శాతం ఓట్లు వచ్చాయని కూడా మరో ప్రచారం జరుగుతోంది. ఈ ఎన్నికల్లో మొత్తం 99.99 శాతం ఓట్లు పోలయ్యాయి. 99.93 శాతం ఓట్లు సాధించిన కిమ్‌కు వ్యతిరేకంగా మిగతా స్వల్ప శాతం ఓట్లైనా పడ్డాయనుకుంటున్నారేమో.. అక్కడ అంత ఛాన్స్ లేదు. ఆయనకు పడని మిగతా ఓట్లలో 0.0037 శాతం ఓటర్లు సముద్రంలో పని చేస్తుండటంతో ఓటు వేయలేకపోయారు. మిగతా వారిలో 0.00003 ఓటర్లు ఓటు వేయలేదు. ఉత్తర కొరియాలో కిమ్‌కు వ్యతిరేకంగా ఎవరూ గొంతెత్తే ప్రసక్తే లేదనే సంగతి తెలిసిందే. ఎన్నికలు దీనికి మినహాయింపేమీ కాదు. అక్కడ ప్రతిపక్షం అనేదే ఉండదు. ఎన్నికల్లో గెలవనందుకు కాదు.. అసలు కిమ్ పార్టీకి పోటీగా బ్యాలెట్ పేపర్‌లో కూడా మరో పార్టీ పేరు, అభ్యర్థి ఉండరు. కిమ్, అతడి అనుకూల నేతలు ముందుగానే ఒక అభ్యర్థిని ఎంపిక చేస్తారు. అతడినే ఓటర్లు అంగీకరించడం లేదా తిరస్కరించడం మాత్రమే చేయాలి. అంతేకానీ, మరో పార్టీ నేత పోటీలో ఉండరు. ఈ ఎన్నికల్లో ఎవరైనా ఓటు వేయలేదు అంటే ఆ అభ్యర్థికి నో చెప్పినట్లే అర్థం. ఇలా నో చెప్పే అవకాశం కూడా గతంలో అక్కడ లేదు. 1957 తర్వాత ఇలా నో చెప్పే అవకాశం కల్పించడం ఇదే మొదటిసారి. ఇక, ఈ ఎన్నికల్లో మొత్తం 687 మంది పోటీ చేయగా, అందరూ గెలిచారు. వీరిలో కార్మికులు, రైతులు, మేధావులు, మిలిటరీ సిబ్బంది, ఇతర అధికారులు ఉన్నారు. ప్రస్తుతం ఉత్తర కొరియా అధినేతగా ఉన్న కిమ్ 2011లో అధికారం చేపట్టారు. అప్పటినుంచి ఆయనకు అక్కడ ఎదురే లేదు.

## హరీశ్‌రావుతో ఆయిల్ పామ్ సాగు చేయించే బాధ్యత నాది

దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు ఆయిల్ పామ్ సాగు కోసం ఎంతగానో కృషి చేశారని ప్రస్తావించారు. హరీశ్‌రావు గతంలో తన తోటలోని ఆయిల్ పామ్ సాగును చూసి రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు చేయాలని ఆలోచన చేశారని అన్నారు. హరీశ్‌రావుతో ఆయిల్ పామ్ సాగు చేయించే బాధ్యత తనదని చెప్పుకొచ్చారు. పదవులు శాశ్వతం కాదని, ప్రజా ప్రతినిధులు మొదట ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. వరిసాగులో కూడా ఆయిల్ పామ్ సాగు చేయొచ్చని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆయిల్ పామ్‌పై ఇంపోర్ట్ డ్యూటీని పాత పద్ధతిలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని 16 నెలల్లో ఆధునాతన టెక్నాలజీతో ఏర్పాటు చేసుకున్నామని వివరించారు.

**రాష్ట్రంలో ఎక్కడ రిఫైనరీ లేదు..**

రాష్ట్రంలో ఎక్కడ రిఫైనరీ లేదని, సిద్దిపేటలో రిఫైనరీకి సీఎం రేవంత్‌రెడ్డి రేపు(శుక్రవారం) శంకుస్థాపన చేస్తున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మూడు రోజుల పాటు ఇక్కడ రైతు మేళా కొనసాగుతుందని వెల్లడించారు. రాష్ట్రంలోని నిష్ణాతులైన సైంటిస్టులతో ఇక్కడ రైతన్నలకు అవగాహన కల్పిస్తామని చెప్పుకొచ్చారు. ఈ ఏడాదిలో మరో 5 ఆయిల్ పామ్ ప్యాక్టరీలు ప్రారంభిస్తామని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ కార్పొరేషన్ చైర్మన్ కోదండ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాగితాల మాయాజాలం.. ఆయుధానికి తుప్పు పట్టిందా?

సమాచార హక్కు చట్టం-2005 ప్రజాస్వామ్యంలో పారదర్శకతను బలోపేతం చేయడానికి రూపొందించిన కీలక సాధనం. ప్రారంభ సంవత్సరాల్లో ఈ చట్టం ద్వారా అనేక అవినీతి అంశాలు వెలుగులోకి వచ్చి పరిపాలనా వ్యవస్థలో బాధ్యతను పెంచాయి. అయితే తాజా గణాంకాలు పరిస్థితి మారుతున్నట్లు సూచిస్తున్నాయి. కేంద్ర సమాచార కమిషన్ వార్షిక నివేదిక (2022-23) ప్రకారం దేశవ్యాప్తంగా లక్షలాది ఆర్టీఐ దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉన్నాయి. ముఖ్యంగా కొన్ని పెద్ద రాష్ట్రాల్లో కేసుల పెండింగ్ సంఖ్య గణనీయంగా ఉంది. చట్టం ప్రకారం 30 రోజులలోగా సమాధానం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, అనేక సందర్భాల్లో ఆలస్యం జరుగుతున్నట్లు ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ప్రతి దరఖాస్తుపై ఖర్చు చేస్తున్నప్పటికీ, పౌరులకు పూర్తి సమాచారం అందడంలో లోపాలు ఉన్నాయని విశ్లేషణలు సూచిస్తున్నాయి. ఈ పరిస్థితి పారదర్శకత లక్ష్యాల సాధనలో సవాళ్లను చూపుతోంది.

సెక్షన్ల వినియోగంలో వింత విన్యాసాలు

సమాచారం అందించడంలో చట్టంలోని కొన్ని మినహాయింపు నిబంధనల వినియోగంపై తరచూ చర్చ జరుగుతోంది. ముఖ్యంగా సెక్షన్ 8(1)(జే) కింద వ్యక్తిగత సమాచారంగా పేర్కొంటూ కొన్ని వివరాలను నిరాకరించే ధోరణి కనిపిస్తోందని ఆర్టీఐ కార్యకర్తలు చెబుతున్నారు. అలాగే సెక్షన్ 8(1)(హెచ్) కింద విచారణకు ఆటంకం కలుగుతుందని పేర్కొనడం కూడా అనేక కేసుల్లో కనిపిస్తోంది. అయితే సుప్రీంకోర్టు (గిరీష్ రామచంద్ర దేశ్‌పాండే వర్సెస్ సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్, 2012) తీర్పులో ప్రజా సేవకుల సేవా వివరాలు కొన్ని సందర్భాల్లో ప్రజా ప్రయోజనానికి చెందుతాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో చట్ట నిబంధనల వినియోగంలో సమతుల్యత అవసరమనే అభిప్రాయం నిపుణుల్లో వ్యక్తమవుతోంది. సరైన మార్గదర్శకాలు క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలైతే పారదర్శకత మరింత బలోపేతం అవుతుందని విశ్లేషకులు సూచిస్తున్నారు.

డిజిటల్ వ్యవస్థలో 'సర్వర్ డౌన్' సంస్కృతి

డిజిటల్ ఇండియా కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలను ఆన్లైన్‌లో అందుబాటులోకి తేవడం లక్ష్యం. అయినప్పటికీ ఆర్టీఐ అమలులో మార్పులు సమానంగా ప్రతిబింబించడంలేదని అనుభవాలు సూచిస్తున్నాయి. సెక్షన్ 7(9) ప్రకారం సమాచారం అందుబాటులో ఉన్న రూపంలో ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, కొన్ని కార్యాలయాల్లో సాంకేతిక పరిమితులు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. "సర్వర్ సమస్యలు", "స్కానింగ్ సదుపాయాల కొరత" వంటి కారణాలు అప్పుడప్పుడు వినిపిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర స్థాయిలో డిజిటలైజేషన్‌కు మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, వాటి అమలులో ప్రాంతాలవారీగా తేడాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఫలితంగా పౌరులు డిజిటల్ మార్గాల్లో సమాచారం పొందడంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాంకేతిక వనరుల సమర్థ వినియోగం పెరిగితే సమస్యలు తగ్గే అవకాశముంది.

**ఫీజుల అంశంపై ఆందోళనలు**

**ఆర్టీఐ చట్టం ప్రకారం సమాచారం కోసం సాధారణంగా తక్కువ ఫీజులు మాత్రమే వసూలు చేయాలి. అయితే కొన్ని సందర్భాల్లో అవసరమైనదానికంటే ఎక్కువ పేజీలు చూపించి ఫీజులు పెరిగినట్లు ఫిర్యాదులు ఉన్నాయి. ముఖ్యంగా చిన్న పరిమాణంలోని సమాచారం కోసం కూడా అధిక మొత్తాలు సూచించబడుతున్నాయని కార్యకర్తలు చెబుతున్నారు. డిజిటల్ కాపీల రూపంలో సమాచారం అందించడం సాధ్యమైనప్పటికీ, కొన్ని సందర్భాల్లో సాంకేతిక కారణాలతో ఆలస్యం జరుగుతోందని తెలుస్తోంది. ఈ పరిస్థితి సామాన్య పౌరులకు ఆర్థిక భారంగా మారే అవకాశముందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. సమాచారం అందుబాటులో ఉండాలి కానీ అది భారంగా మారకూడదనే అభిప్రాయం బలపడుతోంది. ఫీజుల వ్యవస్థ పారదర్శకంగా, సమంజసంగా అమలవడం అవసరం.**

బదిలీ ప్రక్రియలో భరతనాట్యం..

సెక్షన్ 6(3) ప్రకారం అవసరమైతే దరఖాస్తులను సంబంధిత శాఖలకు బదిలీ చేయవచ్చు. అయితే ఈ ప్రక్రియలో ఆలస్యం జరుగుతున్నట్లు పౌరుల అనుభవాలు సూచిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఒక దరఖాస్తు పలుమార్లు విభాగాల మధ్య మారుతూ సమాధానం ఆలస్యమవుతోందని ఫిర్యాదులు ఉన్నాయి. చట్టం నిర్దేశించిన గడువులో సమాధానం అందకపోవడం వల్ల పౌరులు ఇబ్బందులు పడుతున్నారు. బాధ్యత స్పష్టంగా నిర్ణయించకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమయపాలనతో అమలు చేస్తే పౌరుల నమ్మకం పెరుగుతుంది. బాధ్యతాయుత విధానాలు అవసరం.

అప్పీళ్ల వ్యవస్థలో ఆలస్యం

సమాచారం అందకపోతే అప్పీల్ చేసే అవకాశం ఉన్నప్పటికీ, ఆ ప్రక్రియలో కూడా ఆలస్యం ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర సమాచార కమిషన్ల వద్ద గణనీయ సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. కొన్ని నివేదికల ప్రకారం కేసుల పరిష్కారానికి నెలల నుండి సంవత్సరాల వరకు సమయం పడుతోంది. సెక్షన్ 20 ప్రకారం గడువులోగా సమాచారం ఇవ్వని అధికారులపై రోజుకు రూ. 250 చొప్పున జరిమానా విధించే అధికారం ఉన్నా, అది కేవలం 2% కేసుల్లో మాత్రమే అమలవుతోంది. ఫలితంగా అధికారులు చట్టాన్ని ఉల్లంఘించినా తమకేమీ కాదనే పోకడతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. "ఆలస్యమైన న్యాయం అంటే న్యాయం కానట్లే" అనే భావన ఆర్టీఐ కార్యకర్తల్లో బలంగా నాటుకుపోతోంది. ఈ పరిస్థితి చట్టం యొక్క ప్రభావాన్ని తగ్గించడమే కాకుండా పౌరులను నిరుత్సాహానికి గురిచేస్తోంది.

పరిష్కార దిశగా చర్యలు అవసరం

సమాచార హక్కు చట్టం ప్రభావవంతంగా కొనసాగాలంటే కొన్ని కీలక చర్యలు అవసరం. సమాచార కమిషన్లలో ఖాళీలను భర్తీ చేసి కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయడం ముఖ్యమైన అంశం. సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రభుత్వ శాఖలు కీలక సమాచారాన్ని స్వయంచాలకంగా ప్రజలకు అందుబాటులో ఉంచాలి. డిజిటలైజేషన్‌ను వేగవంతం చేసి పౌరులకు సులభంగా సమాచారం అందే విధంగా చర్యలు తీసుకోవాలి. ఫీజుల వ్యవస్థ పారదర్శకంగా అమలు కావాలి. పౌరులు కూడా చట్టబద్ధమైన మార్గాల్లో తమ హక్కులను వినియోగించుకోవాలి. ఈ విధంగా సమష్టి కృషితో పారదర్శకతను బలోపేతం చేయడం సాధ్యమవుతుంది.

**ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**
**9640466464**

## పశ్చిమాసియాలో శాంతి స్థాపనకు చొరవ చూపండి..

పశ్చిమాసియాలో తక్షణమే శాంతి స్థాపనకు చొరవ చూపాలని ఆయన గురువారం ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మన్యుయేల్ మక్రాన్, మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, ఒమన్ సుల్తాన్‌ను విజ్ఞప్తి చేశారు. ఇజ్రాయేల్, అమెరికా దాడులకు ప్రతిచర్యగా సౌదీ అరేబియాలోని గ్యాస్ రిఫైనరీ కేంద్రాలపై ఇరాన్ విరుచుకుపడుతోంది. ఫలితంగా ముడి చమురు ధర.. లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ ధరలు ఆకాశాన్నంటేలా ఉన్నాయి. యుద్ధం ఇలానే కొనసాగితే గ్యాస్ సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సిన ముప్పు తప్పేలా లేదు. దాంతో.. తక్షణమే పశ్చిమాసియాలో శాంతి, సుస్థిరత స్థాపనకు కృషి చేయాలని భారత ప్రధాని ప్రపంచ నేతలను కోరారు. ఇదే అంశంపై గురువారం ఆయన ఫ్రాన్స్ అధ్యక్షుడు, మలేషియా ప్రధాని, ఒమన్ సుల్తాన్‌తో ప్రత్యేకంగా మాట్లాడారు.

**చమురు, గ్యాస్ నిల్వల వివరాలు చెప్పండి..**

ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఇంధన కొరత ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో దేశంలో ఇంధన, గ్యాస్ కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తోంది. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పెట్రోల్, సహజవాయువు సరఫరా గొలుసును పర్యవేక్షించేందుకు ఒక కేంద్రీకృత వ్యవస్థను ఏర్పాటు చేసే ఉద్దేశంతో ఈ నోటిఫికేషన్ జారీ చేసింది. ఆయా కంపెనీలు పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలసిస్ సెల్ (PPAC) కి ఈ వివరాలు అందించాలని ఆర్డర్ వేసింది.

## పూర్తిస్థాయిలో పంట నష్టాన్ని లెక్కించాలి

అలాగే ఉపాధి కల్పనపై సీఎం చంద్రబాబు చర్చించారు. జాబ్ ఫస్ట్ అనేది కూటమి ప్రభుత్వ విధానమని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో 6 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. పెట్టుబడులు, పరిశ్రమల స్థాపనతో పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖల్లో 10,060 ఉద్యోగాలను భర్తీ చేశామని వెల్లడించారు. మే 15వ తేదీ నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## విప్‌ల నియామకం

**శాసనమండలి విప్‌ల నియామకం..**

శాసనమండలిలో ప్రభుత్వ పక్షాన సభ్యులను సమన్వయం చేసేందుకు ఇద్దరు ఎమ్మెల్సీలకు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. వారిలో అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్ ఉన్నారు. సభలో కీలక బిల్లులు ప్రవేశపెట్టినప్పుడు సభ్యులందరూ హాజరయ్యేలా చూడటం వీరి ప్రధాన విధి.

పెరగనున్న ప్రభుత్వ బలం..

పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఎవరూ వెళ్లకుండా 'విప్' జారీ చేసే అధికారం వీరికి ఉంటుంది. ఈ నియామకాలతో అటు అసెంబ్లీలో, ఇటు మండలిలో ప్రభుత్వానికి బలం పెరగనుంది. ప్రతిపక్షాల విమర్శలను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో ఈ ఐదుగురు నేతలు కీలక పాత్ర పోషించనున్నారు.

# మూసి నది నిర్వాసితులకు
# న్యాయం చేశాకే ముందుకు సాగుతాం

## ప్రజల సంక్షేమం, తెలంగాణ అభివృద్ధిపై ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం

## ఉగాది వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్, మార్చి 19(నినాదం )**
కరీంనగర్‌లో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా కరీంనగర్ లోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ గౌడ్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగుండాలని ప్రార్థించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఎటువంటి అడ్డంకులు లేకుండా ప్రజలకు చేరాలని కోరుకున్నారు.ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని



తెలిపారు. అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. జాతీయ గీతాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే శాసనసభ సభాపతి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.గాంధీ సిద్ధాంతాలను అవమానించే వ్యాఖ్యలను ఖండిస్తూ, మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తుచేశారు. దేశ అభివృద్ధికి జవహర్‌లాల్ నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు చేసిన సంస్కరణలు కీలకమని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శలు చేస్తూ, దేశానికి నిర్మాణాత్మకంగా చేసిన పనులపై ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంపై బీజేపీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో సోనియా గాంధీ పాత్రను గుర్తుచేశారు. మూసి నది అభివృద్ధిపై మాట్లాడుతూ, నిర్వాసితులకు న్యాయం చేసిన తర్వాతే ముందుకు సాగుతామని తెలిపారు. ఎవరికి అన్యాయం జరగనివ్వమని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా పేదలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, లైబ్రరీ చైర్మెన్ సత్తు మల్లేష్, కరీంనగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కార్పొరేటర్ అంజన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ గౌడ్, ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ముస్లిం సోదరులకు బట్టలు పంపిణీ చేసిన
# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా, మార్చి 19 ( నినాదం)**
ముస్లిం పెద్దలు, ఇమామ్‌లు, మోజంలకు బట్టలు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే నివాసంలో ఉప్పల్ నియోజకవర్గంలోని ముస్లిం సోదరుల కోసం బిఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బట్టలు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం పెద్దలు, ఇమామ్‌లు, మోజంలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి, సహనం, సేవా భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సఖ్యతతో, సౌభ్రాతృత్వంతో జీవించాలని ఆకాంక్షించారు. పేద మరియు అర్హులైన కుటుంబాలకు సహాయం చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు బద్రుద్దీన్, బీఆర్ఎస్ పార్టీ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, జహంగీర్ రహీం , నవీన్, మాస శేఖర్, రహమాన్, కార్యకర్తలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# ఉగాది పర్వదినాన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

**చేవెళ్ల మార్చి19 (నినాదం):**
తెలంగాణ ప్రభుత్వం పేదలకు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను ఉగాది పర్వదినాన ప్రారంభించడం చాలా సంతోష దగ్గ విషయమని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ళ 1, 2 వార్డులల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కె. శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతవెంకట్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఉగాది పర్వదినాన పేదల సొంతింటి కల నెరవేరడంతో ఆ కుటుంబానికి మర్చిపోలేని రోజుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు, ప్రజలు ఉన్నారు.



# భూపాలపల్లి ఎస్పీకి జన్మదిన, ఉగాది శుభాకాంక్షలు

## మల్హార్ మండల్ ఉపసర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో సన్మానం

**మల్హార్ మార్చి 19 (నినాదం):**
భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్ ఐపీఎస్ గారికి జన్మదిన శుభాకాంక్షలు మరియు ఉగాది పండుగ శుభాకాంక్షలను మలహర్ మండల్ ఉపసర్పంచ్‌ల ఫోరం సభ్యులు ఘనంగా తెలియజేశారు. మండల అధ్యక్షులు లకావత్ సవేందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఎస్పీ తో కేక్ కట్ చేయించి, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి రాజు, బానోత్ రాజేందర్, అట్టెం సంతోష్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.



# అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తికి చంద్రుగొండలో ఘనంగా సన్మానం!

**పాలేరు మార్చి 19( నినాదం)**
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి.గుగ్గిళ్ళ దివ్యమూర్తి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండలో యూత్ ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మోటివేషనల్ స్పీకర్ గా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దివ్యమూర్తి యువతను మరియు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువత మంచి అలవాట్లతో మంచి అభ్యుదయ భావాలు కలిగి సమాజంలో ఈ పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లాలని అన్నారు. నేటి యువత రేపటి భావితరాలకు స్ఫూర్తి అని తెలియజేశారు.అక్కడ యువత గుగ్గిళ్ళ దివ్యమూర్తి మా ప్రాంతానికి రావడం గొప్ప విషయమని అన్నారు. తదనంతరం దివ్యమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ దివ్యమూర్తి మాట్లాడుతూ ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని ఇప్పటివరకు తనకు 126 వేదికల మీద సన్మానం జరిగిందని తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో చాపలమడుగు వీరబాబు, కుక్కమూడి బాల ప్రసాద్, పాస్టర్ మోజెస్, వార్డుమెంబర్ కృష్ణ,చాపలమడుగు రాములు,కాకటి నతానియేలు, కాకటి తిమోతి, కుక్కమూడి చిట్టిబాబు, చాపలమడుగు రమణ, నారపోగు అశోక్ , చాపలమడుగు నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# మట్టి కుండతో
# మంచి ఆరోగ్యం

## ఎండాకాలం దాహం తీర్చే మట్టి పాత్రలు

## కుమ్మరులకు ఉపాధి... కుండకు కొండంత చరిత్ర

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**
ఆరోగ్యరీత్యా సంపన్నులు కూడా మట్టికుండ నీటిని తాగడానికి మొగ్గు చూపుతుంటారు. గిర్రున తిరిగే కుమ్మరి సారెపై పురుడు పోసుకుంటుంది మట్టికుండ. చెరువు నుంచి మట్టిని తెచ్చి నీటితో తడిపి.. కాలితో తొక్కి.. మట్టిని ముద్దలుగా చేసి.. సారెను అలవోగా తిప్పుతూ.. బ్రహ్మవోలే కుండకు ప్రాణం పోస్తాడు కుమ్మరి. ఎటూ తొణకకుండా ఉండే సారెపై ఉన్న మట్టి ముద్దను సుతారంగా చేసి చేతులతో తాకుతూ కుండగా మలుస్తాడు. తన మునివేళ్ళను ఆడిస్తూ ముందుగా మూతి భాగం, తర్వాత మద్యభాగం, చివరగా



కింది భాగానికి రూపునిస్తాడు. కళాతపస్వి కుండ ఆకారం రూపుదిద్దుకోగానే మట్టి ముద్ద నుంచి దాన్ని వేరు చేసి అప్పుడే పుట్టిన పసిపాపోలే కుండను తన రెండు చేతులతో బయటకి తీస్తాడు. ఇలా తయారు చేసిన పచ్చి కుండలను ఆరబెట్టి తరువాత మంటల్లో ఎర్రగా కాల్చి అమ్మకానికి సిద్ధం చేస్తాడు. పల్లె ప్రాంతాల్లో కుమ్మరులు మట్టి కుండలు తయారు చేసి అమ్ముకుంటారు. అటవీ గ్రామాలకు కావడ్లు, ఎడ్ల బండ్లలో కుండలను తీసుకెళ్లి అమ్ముకుంటారు.

**దాహం తీర్చే మట్టి కుండలు..!**
సూర్యుడికి భయపడి నీడలు చెట్ల కింద తలదాచుకుంటున్నా.. అవి ఓ ప్రాచీన సూక్తి. ఉదయాస్తమయాలతో పోటీపడుతూ ఉరకలు వేసే జీవితంలో అన్ని తట్టుకోలేక ప్రజలు దాహం దాహం అంటే.. నగరాల్లో జీవించే వారు తమ శక్తి కొలది శీతలీకరణ పరికరాలను కొనుగోలు చేస్తే.. గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ని ఉన్నా సాటి ఏదీ లేదు. పేదవాడి



ఫ్రిజ్ ఆరోగ్యరీత్యా చెప్పాలంటే ఫ్రిజ్ వాటర్ కంటే మట్టి కుండలోని చల్లని నీరు ఎంతో ఇష్టం. అందుకే చాలామంది మట్టి కుండలోని నీరు తాగడానికి ఇష్టపడతారు.

**కుండకు కొండంత చరిత్ర..!**
మట్టి కుండ మానవుడి మొదటి శాస్త్రీయ పరికరం. వేల సంవత్సరాల క్రితమే మనిషి తయారు చేయడం నేర్చుకున్నాడు. పురావస్తు శాస్త్రజ్ఞులు ఆనాటి మట్టి కుండలను కూడా తమ తవ్వకాల్లో కనుగొన్నారు. ఆదివాసులు గట్టి పోపడటం గమనించి బంకమట్టితో కుండలు కాల్చడం నేర్చుకుని ఉంటారని చెబుతున్నారు. బంక మట్టితో



**మట్టి కుండలతో ఆరోగ్యం..!**
ఎండాకాలంలో దాహం తీర్చుకోవడానికి ఫ్రిజ్లు కొనలేని వారికి చల్లని నీటిని అందించడం కోసం కుమ్మరి కుండలు ఆరోగ్యన్నిస్తాయి. కుండలోని చల్లని నీరు మనిషికి ఆరోగ్యాన్ని కాపాడతాయని వైద్యులు చెబుతున్నారు. ఈ నీళ్ళు మరింత రుచిగా ఉంటాయి. పైగా తక్కువ ఖర్చుతో కరెంట్ వినియోగం లేకుండానే చల్లని నీటిని అందిస్తుంది. మనిషి ఆరోగ్యం పై ఎలాంటి దుష్ప్రభావం చూపకుండా వేసవి దాహార్తిని తీర్చే కుండలపై సంపన్నులు సైతం మక్కువ పెంచుకుంటున్నారు. అందుకే రకరకాల వచ్చిన ఫ్రిజ్లు వచ్చిన కుండల స్థానం పదిలంగానే ఉంది.

కుండలు చేసే వాటిలో 400 నుంచి 500 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత దాకా వేడి చేస్తారు. ఆ వేడి మట్టిలోని అల్యూమినియం సీక్రెట్స్ను బంధించి ఉంచిన నీటిని తొలగిస్తుంది. ఉష్ణోగ్రతలు తొలగించబడిన నీటి అణువులు లోకి ప్రవేశించి ఫలితంగా శతాబ్దాలుగా అలాగే చెక్కు చెదరకుండా ఉండిపోతాయి. గతంలో మట్టి కుండను కుమ్మరి చక్రం లేకుండానే తయారు చేసే వారు. తర్వాత తరంలో చక్రాన్ని కనిపెట్టారు. కుండల తయారీకి ఒండ్రుమట్టి ప్రధాన ముడిసరుకు గడ్డపై సారే (కుమ్మరి చక్రం) ఉంచి పొడవైన కర్రతో మట్టిముద్దలను కావలసిన ఆకారంలో రూపొందిస్తారు. ఈ మట్టి మొదటి సారె మీద కుండలు, ముంతలు తయారు చేస్తారు. ఇలా తయారైన కుండలు ఎక్కువ కాలం మన్నుతాయి.






# తలగాయం ప్రాణాంతకం కావచ్చు!

## (20 మార్చి "ప్రపంచ తల గాయాల అవగాహన దినం" సందర్భంగా....)

**మన దైనందిన జీవితంలో మనకు అప్పడప్పుడు దెబ్బలు తలుగుతూనే ఉంటాయి, రక్తం కళ్ల చూడవలసి వస్తుంది. శరీర వివిధ భాగాలకు అయ్యే చిన్న, పెద్ద గాయాలకు తగు చికిత్సలు లేదా చిన్న గాయమైతే పసుపు రుద్దుకోవడం లేదా టించర్ అయోడిన్ వాడడం జరుగుతూనే ఉన్నది. కాళ్లు, చేతులు, ఇతర అవయవ భాగాలకు గాయం అయితే పెద్దగా ప్రాణాపాయం ఉండకపోవచ్చు. పుర్రె, తల, మెదడుకు గాయం లేదా నష్టం జరిగినపుడు తల గాయంగా పేర్కొంటారు. తలకు గాయం అయితే మాత్రం చాలా జాగ్రత్తలు తీసుకోవలసి వస్తుందని తెలుపుటకు ప్రతి ఏట 20 మార్చిన "ప్రపంచ తల గాయాల అవగాహన దినం" లేదా "వరల్డ్ హెడ్ ఇంజూరీ అవేర్‌నెస్ డే" పాటించుట ఆనవాయితీగా మారింది.**

తలకు గాయమైనపుడు మాత్రం విధిగా వైద్యులను సంప్రదించవలసిన అవసరం ఉంటుంది. చిన్న గాయమే కదా అని నిర్లక్ష్యం చేస్తే కోమాలోకి వెళ్లడంతో పాటు ప్రాణాంతకంగా కూడా మారవచ్చు. గ్రౌండ్‌లో ఆటలు ఆడుతున్నపుడు లేదా సైక్లింగ్/ స్కేటింగ్/ట్రెక్కింగ్ చేస్తున్నపు కూడా



తలకు గాయాలు కావచ్చు. క్రికెట్ బాల్ తలకు తగిలినపుడు కూడా ప్రాణాంతకం కావచ్చు. శారీరక దాడి, పేలుళ్ళు లేదా విస్ఫోటనాలు జరిగినపుడు కూడా తలకు పెద్ద గాయాలు కావచ్చు.

**శరీర సున్నిత భాగం తల మాత్రమే:**
రోడ్డు ప్రమాదాల్లో, ఎత్తైన ప్రాంతాల నుంచి కింద పడడం వల్ల అత్యధికంగా తలకు గాయాలు తగులుతాయి. శరీరంలో ఏ భాగంలోనూ లేనన్ని నాడులు తల భాగంలోనే ఉంటాయి. అత్యంత సున్నిత అవయవంగా తలకు పేరుంది. తలకు దెబ్బ తగిలి కూడా రక్తం రాకపోయినా ప్రమాదకరం కావచ్చని తెలుసుకోవాలి. తలపై చిన్న లేదా పెద్ద గాయానికి వైద్యులను సత్వరమే సంప్రదించడం తప్పనిసరి అని గుర్తుంచుకోవాలి. తగిలిన దెబ్బ మెదడు సమీపంలోకి వెళితే మరో ప్రమాదకర పరిస్థితి రావచ్చు. మెదడు నాడులపై దెబ్బ ప్రభావం పడితే బ్రెయిన్ స్ట్రోక్, మెదడులో రక్తం గడ్డకట్టడం వంటి అతి ప్రమాదకర పరిస్థితులు రావచ్చు. సాధారణంగా బైక్ ప్రయాణంలో తలకు దెబ్బ తగిలినపుడు వెంటనే ప్రథమ చికిత్స చేస్తూ సమీప ఆసుపత్రికి చేరడం క్షణాల్లో జరిగిపోవాలి. తలకు గాయం అయినపుడు ట్రామా వ్యాధి ప్రమాదం 30 – 40 శాతం ఎక్కువ కావచ్చు.

**తలగాయం తీవ్రత -**
**ప్రమాద స్థాయి:**
ఎత్తైన ప్రదేశాల నుంచి కింద పడడం, ప్రయాణంలో తీవ్ర స్థాయిలో తలకు గాయాలు కావడం వల్ల పుర్రె ఎముకల్లో పగుళ్లు ఏర్పడే ప్రమాదం ఉంది. తలకు గాయం అయినపుడు బొప్పి కట్టడం జరగవచ్చు. మెదడు నాడులకు గట్టి దెబ్బ తగిలితే పక్షవాతం, జ్ఞాపక శక్తి లోపం, కోమాలోకి వెళ్లడం, బ్రెయిన్ డెడ్ దుస్థితి కూడా జరగవచ్చు. తల గాయాలతో మెదడు కమిలిపోవడం, ఓ భాగం నుజ్జునుజ్జు కావడం జరిగితే ఆ మెదడు భాగాలను సర్జరీతో తొలగించే స్థితి రావచ్చు. ఒక వేళ మెదడులో రక్తం గడ్డకట్టినపుడు చిన్నవి కరిగి పోవచ్చు లేదా పెద్ద గడ్డలు అయితే సర్జరీ చేసి తొలగిస్తారు. బైక్ నడిపినపుడు రైడర్‌తో పాటు పిలియన్ రైడర్ కూడా విధిగా హెల్మెట్ వాడాలి. కారులో ప్రయాణిస్తున్నపుడు ప్రతి ఒక్కరు సీట్ బెల్ట్‌ను పెట్టుకోవాలి. మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాంతకం అని గుర్తుంచుకోవాలి.

**తలగాయం లక్షణాలు:**
తలకు గాయం అయినపుడు తలనొప్పి, వాంతులు లేదా వికారం, సమతుల్యత కోల్పోవడం, గందరగోళం, చెవులలో శబ్ద తరంగాలు, జ్ఞాపకశక్తి లోపం, మసక దృష్టి, మాటలు తడబడడం, అలసట, స్పందన కోల్పోవడం, చికాకు పడడం, మూర్ఛ, స్పృహ కోల్పోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. తల గాయాల నిర్మూలనకు బైక్ నడుపుతున్నపుడు విధిగా హెల్మెట్ ధరించడం, కారులో సీటు బెల్ట్ పెట్టుకోవడం, వాహన ప్రయాణ సమయంలో మద్యం లేదా మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండడం, సురక్షితంగా డ్రైవింగ్ చేయడం, రోడ్డు/ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించడం, తలకు చిన్న దెబ్బ తగిలినా వెంటనే వైద్యులను సంప్రదించడం విధిగా జరగాలి. తలకు తేలికపాటి నుంచి తీవ్రమైన గాయాలు తగులవచ్చు. తలకు గాయం తగిలినపుడు ప్రథమ చికిత్స చేస్తూ సమీప ఆసుపత్రికి చేరడం, రక్తస్రావాన్ని అరికట్టడం, వైద్యుల సూచనలు పాటించడం జరగాలి. తల గాయంతో శ్వాస ఇబ్బంది జరిగితే సిపిఆర్ ప్రథమ చికిత్స కూడా చేయవచ్చు. తలకు గాయమైన 6 గంటల లోపు ఆసుపత్రికి చేయడం మంచిదని తెలుసుకోవాలి. తల గాయాలు తగులకుండా జాగ్రత్త పడడం ఉత్తమ మార్గమని గమనిద్దాం, దురదృష్టవశాత్తు తలకు చిన్న లేదా పెద్ద దెబ్బ తగిలితే వెంటనే వైద్యులను సంప్రదిద్దాం. తల గాయాల అవగాహనలేమి కోరల్లో మన అమూల్యమైన ప్రాణాలు పోకుండా చూసుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

### చెడును విసర్జించి మంచిని స్వీకరించడమే

# పరాభవ నామ సంవత్సర ఉగాది కానుక

### రాహు కేతువుల ప్రవాహం ఎక్కువ... పంచాంగ శ్రవణం భాష్యం

**మణుగూరు మార్చి 19 (నినాదం):**
చెడును విసర్జించి మంచిని స్వీకరించడమే ఈ ఏడాది పరాభనామ సంవత్సరం ఉగాది కానుకగా మిగిలి ఉందని పంచాంగ శ్రవణ నిపుణుల అభిప్రాయం. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో జరిగిన నూతన సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమము శోభయానంగా జరిగింది. ఈ పంచాంగ శ్రవణ కార్యక్రమంలో ప్రముఖులు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పంచాంగ శ్రవణను నిపుణులు శేషగిరి శాస్త్రి ఆధ్వర్యంలో కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. పంచాంగం నిపుణులు శేషగిరి శాస్త్రి నూతన సంవత్సర ఉగాది సందర్భంగా 12 రాశుల్లో ఉండే పంచాంగ శ్రవణలో ఉండే మంచి చెడులను ఆయన ప్రసంగం ద్వారా వివరించారు. ఈ ఏడాది రాహు కేతువుల ప్రభావము ఎక్కువగా కాల గమన పరిస్థితులపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆయన అన్నారు. పరాబనామ సంవత్సరము అంతరార్థము విశ్లేషణము కఠోర నియమాలతో విశ్లేష ణ చేయగా వచ్చిన ఫలితమే ఉగాది ప్రత్యేకత. ప్రతి మనిషి చెడును విసర్జించి మంచిని స్వీకరించడమే పరాబనామ సంవత్సర కాల ఆకృత్యాలనుంచి ఆహ్లాదమంతంగా జీవించే అవకాశం ఉందని ఆయన అన్నారు. పరాభము అనగా అవమానము, బాధలు, కష్టాలు, ఇబ్బందులు నుంచి ఉగాది పచ్చడి స్వీకరణతో విముక్తి కలిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. చైత్ర శుద్ధ పాడ్య మీరోజున ప్రారంభమైన సృష్టిలో





ప్రత్యేకమైనది బ్రహ్మదేవుడు అనుకరించిన తీపి గుర్తులే ఈ బాధలు కష్టాలు అవమానాలు అని స్పష్టం చేశారు. 1966 సంవత్సరంలో వచ్చిన పరాభనామ సంవత్సరం మరల 60 ఏళ్ల తర్వాత రావడం పంచాంగ శ్రవణాన్ని భావ ద్వేషాలను కుదిపేసే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆయన అన్నారు. కంటికి కనిపించేది అంతా కష్టాలు కాదని, మనసుకు కలిగేదంత బాధలు కాదని, కష్టాలు బాధలు కన్నీరు ఇది ఎప్పుడు శాశ్వతం కాదని ఆయన అన్నారు. ఇది సృష్టిలో బ్రహ్మ రహస్యమే తప్ప ప్రతి మానవుడు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పంచాంగ శ్రవణ నిపుణులు అభిప్రాయం. పంచాంగ నిపుణుల భావాలను చివరి తీర్పుగా తీసుకోవద్దని ఇది కేవలం హెచ్చరిక మాత్రమేనని పూర్తి అధికారం ఆ బ్రహ్మదేవుడు పై ఆధారపడే ఉంటుందని ఆయన అన్నారు. పరాభనామ సంవత్సరంలో పంచాంగ నిపుణులు ద్వారా వెల్లడైన ముఖ్య విషయాలు. మనుషులు మధ్య విభేదాలు, ఒకరిపై ఒకరు కుట్రాలు, కుతంత్రాలు, కుటిల భావాలు కలిగి ఉంటారని హెచ్చరిక. కాలమాన పరిస్థితుల ప్రభావము అతివృష్టి అనావృష్టి, యుద్ధ తంత్రాలు భూప్రళయాలు, ఆస్తి నష్టాలు, పశు నష్టం, తదితర భావాలు పరాభరణం సంవత్సరానికి సవాల్ విసిరే అవకాశం ఉందని పంచాంగం నిపుణుల శేషగిరి శాస్త్రి అభిప్రాయపడ్డారు. ఏది ఏమైనా ప్రతి మనిషి కాలగనుగుణంగా హెచ్చరికలను స్వీకరించి తగు జాగ్రత్తలు తీసుకుని దైవ సంకల్పం ద్వారా పూజలు యాగాలు ద్వారా ఎటువంటి విపత్కరపరిస్థితి అయినా విసర్జించవచ్చని ఆయన అన్నారు. సనాతన ధర్మాన్ని పాటించడం అంటే తల్లిదండ్రులను గౌరవించడం అక్కచెల్లెలను అన్నదమ్ములను గౌరవిస్తూ ఎదుట వ్యక్తుల ద్వారా గౌరవంగా ప్రవర్తిస్తే అంతకంటే దైవం మోక్ష లేదని ఆయన అన్నారు. ఎటువంటి దానధర్మాలు పుణ్యక్షేత్రాలు ద్వారా రానిది సనాతన ధర్మం మనిషిని ఆయుని శక్తిని పెంచే దృఢమైన సంకల్పం ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం ఉగాది పచ్చడిని పాల్గొన్న భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిఎస్పి రవీంద్రారెడ్డి, సమితి సింగారం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, ప్రముఖులు పాల్గొన్నారు.



### పరాభావ నామ సంవత్సర

## తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

**గద్వాల ప్రతినిధి మార్చి 19 (నినాదం)**
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలో ఉగాది పండుగ సందర్భంగా ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధ నంద యోగేశ్వర్లు దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం 'పరాభావ నామ సంవత్సర తెలుగు క్యాలెండర్'ను అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ మరియు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎక్లాస్పురం నరసింహారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో,, అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెండవ వార్డ్ కౌన్సిలర్ రజాక్, మాజీ కౌన్సిలర్ చాకలి నరసింహులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నేత మౌల,ఎక్లాస్ పురం కమ్మరి వీరేష్, ఎగ్లాస్పురం గ్రామవాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం

### ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్




**గద్వాల బ్యూరో మార్చి 19 (నినాదం)**
గురువారం జోగులాంబ గద్వాల జిల్లా ఐఎఫ్టియు ఐజ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌక్ లో గోడ పత్రికలు విడుదల చేసి ఈ సందర్భంగా జమ్మిచెడు కార్తీక్పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ. 2026 ఏప్రిల్ ఒకటి నుండి అమల్లోకి వస్తున్న లేబర్ కోడ్స్ కార్మికవర్గానికీ ఉరితాళ్లు కానున్నాయి అని అన్నారు. కనుక దేశ కార్మిక వర్గానికి మరణ శాసనాలైనా నాలుగు లేబర్ కోడ్స్ను వెంటనే రద్దు చేయాలనీ కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ యఫ్ టి యూ ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది అని అన్నారు . కేంద్ర స్థాయిలో ఉన్న పాత చట్టాల్లో యూనియన్లను యాజమాన్యాలు గుర్తించాలన్న నిబంధన లేదు. రిజిస్టరయిన అన్ని యూనియన్లు డిమాండ్ల పత్రాన్ని రూపొందించే హక్కును, వాటిపై సమ్మెలోకి వెళ్లి, తనతో సంప్రదింపులు జరపమని ప్రభుత్వం/ యాజమాన్యంపై ఒత్తిడి చేసే హక్కును కార్మికులు కలిగి ఉన్నారు అని అన్నారు. నిజానికి యూనియన్ లేకపోయినా ఒక కార్మిక జనరల్ బాడీ సమావేశంలో ఎంపికైన ఐదుగురు కార్మిక ప్రతినిధులను కూడా డిమాండ్ పత్రాలు రూపొందించి సమ్మె నోటీసు ఇచ్చి సంప్రదింపులు జరపమని ఒత్తిడి చేసి ఒప్పందం చేయవచ్చును అని తెలిపారు. ఈ హక్కులను ఐఆర్ కోడ్ పూర్తిగా నిరాకరిస్తుంది. లేబర్ కోడ్స్లోని సెక్షన్ 62(1) సమ్మె హక్కును, సెక్షన్ 6(2),6(4) యూనియన్లను ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని సంక్షిప్తం చేయడమే కాక క్రమంగా వాటిని సంపూర్ణంగా నిరాకరిస్తాయి. ప్రస్తుత నూతన ఐఆర్ కోడ్ ప్రకారం ఒక పరిశ్రమలో 51 శాతం లేదా అంతకంటే ఎక్కువ మంది కార్మికుల సభ్యత్వం కలిగిన సంఘాన్నే గుర్తింపు సంఘంగా గుర్తిస్తారు వారితోనే యజమాన్యం ప్రభుత్వ సంప్రదింపులు జరుగుతుంది అని అన్నారు. లేబర్ కోర్సును రద్దు చేయను పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. మార్చి 23 జిల్లా సెంట్రల్ లేబర్ కమిషనర్ మహా ధర్నాను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో.. బింగు దొడ్డి శ్రీనివాసులు చరణ్ వెంకటేష్ మహేష్ ఉపేంద్ర నరసింహులు చాంద్ పాషా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# ఘనంగా ఉగాది వేడుకలు

### 2026 ఉగాది-2028 ఉగాది వరకు స్విమర్స్ అసోసియేషన్ నూతన కమిటీ





**మధిర, మార్చి 19 (నినాదం):**
గురువారం రోజు మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మధిర లో ట్యాంక్ బండ్ కట్టమైసమ్మ గుడి వద్ద అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ పూజా కార్యక్రమాలువేడుకలు ఘనంగా జరిగినవి. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ కొత్త సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని, ప్రజలందరూ సుఖశాంతులతో, శాంతి సౌఖ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, భగవంతుని కరుణ, ప్రకృతి మాత దీవెన సమాజం మీద ఉండాలని కోరారు. తదనంతరం సభ్యులందరూ ఉగాది పచ్చడిని అందరికీ అందించి దాని యొక్క విశిష్టతను అందరికీ తెలియజేయడం జరిగింది. సభ్యులందరికీ కమిటీ వారు ఫలహార ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో జంగా శ్రీనివాస్ రెడ్డి, చల్లా సత్యనారాయణ, గొల్లపల్లి శ్రీనివాసాచారి, పిల్లి నరసింహారావు, కొల్లి నరసింహారావు, బజాజ్ సాంబిరెడ్డి, బనగండ్లపాటి మూర్తి, వనమా కిరణ్, లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, షేక్ సుకూర్, మేకల ఉపేంద్ర, సముద్రాల ఉపేందర్, ఫైర్ పిచ్చిరెడ్డి, ఎస్బిఐ రాజశేఖర్ రెడ్డి, గుర్రాల జనార్దన్ రెడ్డి, మందపల్లి రాంబాబు, సి ఆర్ పి ఎఫ్ వెంకట్రావు పాల్గొన్నారు. తదనంతర కార్యక్రమంలో 2026 ఉగాది2028 ఉగాది వరకు మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకొని ప్రకటించడమైనది. కమిటీ వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి శాశ్వత అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి చుక్కా రాంబాబు, సహాయ కార్యదర్శి గొల్లపల్లి శ్రీనివాసచారి, కోశాధికారి శీలం శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, చల్లా సత్యనారాయణ, జింకల కోటేశ్వరరావు, గండూరి రాంబాబు, లింగంపల్లి అప్పారావు, కళ్యాణపు పూర్ణచంద్రరావు, మహంకాళి వెంకట శ్రీనివాసరావు, అబ్దుల్ హనీఫ్. గౌరవ సలహాదారులు జంగా శ్రీనివాస్ రెడ్డి, ఆదూరి అబ్రహం, బలిగండ్లపాటి వెంకట రామ్మూర్తి, బజాజ్ సామి రెడ్డి, తూములూరి రాజా, రావూరి రాము, రంగిశెట్టి శ్రీనివాసరావు, మునగాల తిరుపతిరెడ్డి, కొలగాని ప్రసాద్, పిల్లి నరసింహారావు, కస్తాల సతీష్, కొండూరు ఎల్లమంద రావు, ఊటుకూరి భాస్కరరావు, కొత్తూరు నరసింహారావు, షేక్ పాషా (కలర్స్), వేముల ఆంజనేయులు, కటకం రాంబాబు, కొంకా నారాయణ. ప్రచార కార్యదర్శులు ఎలమద్ది రాము, వేముల నవీన్ కుమార్, ధారా సుధాకర్, కొన్ని నరసింహారావు (కేఎన్ఆర్), చలువది రాజశేఖర్. ఆడిట్ కమిటీ ఆవుల సంతోష్ కుమార్, నంబూరు మురళి, శాఖమూడి బ్రహ్మయ్య, వందనపు శ్రీనివాసరావు, మార్త శ్రీను, మేడ గోపీనాథ్. స్విమ్మింగ్ కోచ్ లు ఊటుకూరు భాస్కరరావు, వట్టే సైదులు, మేకల ఉపేంద్ర, చల్లా సత్యనారాయణ. కార్యవర్గ సభ్యులు కంచి పోగు ఆదాం, షేక్ జానీ, షేక్ సుకూర్, సముద్రాల ఉపేందర్, ఈర్ల శ్రీశైలం, లింగాల శ్రీనివాసరావు. నూతనకమిటీ సభ్యులందరికీ మిగిలిన సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేసి అందరం సంఘటితంగా సేవా కార్యక్రమాలను సంస్థకు పేరు తెచ్చే విధంగా చేద్దామని ప్రకటించడం జరిగింది.

# ప్రపంచ పిచ్చుకల దినోత్సవం

**పక్షుల సంరక్షణ సంస్థ అయిన "నేచర్ ఫరెవర్" ద్వారా 2010లో, "ప్రపంచ పిచ్చుకల దినోత్సవం" ప్రారంభించబడింది. వాతావరణ మార్పు మరియు వేగంగా విస్తురిస్తున్న పట్టణీకరణ నేపథ్యంలో క్షీణిస్తున్న పిచ్చుకల జనాభా గురించి అవగాహన కల్పించడం మరియు పర్యావరణ సమతుల్యత కోసం ఈ ముఖ్యమైన పక్షులను సంరక్షించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పడం దీని ముఖ్య ఉద్దేశం. ప్రతి సంవత్సరం మార్చి 20న పాటించే ఈ అంతర్జాతీయ కార్యక్రమం, ప్రపంచవ్యాప్తంగా 50కి పైగా దేశాలలో నిర్వహించబడుతుంది. పిచ్చుకలను రక్షించడం మరియు వాటి సంఖ్య క్షీణించకుండా అడ్డుకోవడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమం ఐరోపా మరియు దక్షిణాసియాలో గణనీయమైన ప్రజాదరణను పొందింది. భారతదేశం మరియు ఫ్రాన్స్‌లలో దీని ఉనికి బలంగా ఉన్నప్పటికీ, ఈ కార్యక్రమాన్ని ఆఫ్రికాలో ఎక్కువగా పాటిస్తుండగా ఇది ఉత్తర మరియు దక్షిణ అమెరికా అంతటా విస్తరిస్తోంది.**



**వేగంగా క్షీణిస్తున్న పిచ్చుకలు:**
ప్రపంచవ్యాప్తంగా అంతరించిపోతున్న ఊర పిచ్చుకలు ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్సర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయుసిఎన్) ద్వారా "అతి తక్కువ ఆందోళనకరమైన" జాబితాలో చేర్చబడ్డాయి. ప్రపంచంలోని అత్యంత మరియు విస్తృతంగా ఉనికి గల అడవి పక్షులలో ఒకటిగా మిగిలిపోయినప్పటికీ, అనేక పట్టణ మరియు శివారు ప్రాంతాలలో వాటి జనాభా గణనీయమైన, వేగవంతమైన క్షీణతను ఎదుర్కొంటోంది. ఒకప్పుడు పట్టణ ప్రాంతాల్లో సర్వవ్యాప్తంగా ఉన్న పిచ్చుకలు ఇప్పుడు చూద్దామన్నా మచ్చుకు కానరావడం లేదు. అంతేకాదు, నేటి తరం పిల్లలకు పుస్తకాలు మరియు జంతు ప్రదర్శన శాలలో (జూ) పిచ్చుకలను చూపించాల్సిన అగత్యం ఏర్పడిందంటే అతిశయోక్తి కాదు. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికీ వాటి సంఖ్య ఎక్కువగానే ఉన్నప్పటికీ, అధ్యయనాలు నిర్దిష్ట ప్రాంతాలలో భారీ తగ్గుదలని నమోదు చేశాయి. 1966 నుండి అమెరికాలో 80 శాతం తగ్గుదల ఉన్నట్లు అంచనా. పట్టణీకరణ మరియు అభివృద్ధి చెందుతున్న సమాజం నేపథ్యంలో సాధారణ పెంకుటిల్లు, తాటాకు గుడిసెలు లాంటి పురాతన ఆవాసాల స్థానంలో ఆధునిక సిమెంట్ భవనాల నిర్మాణం కారణంగా గూడు కట్టుకునే ప్రదేశాలకు అవకాశాలు లేకపోవడం, ఆహార లభ్యత తగ్గడం, మోతాదుకు మించి పురుగుమందుల వాడకం, పట్టణ ప్రాంతాల్లో నానాటికీ పెరిగిపోతున్న శబ్ద కాలుష్యం, సెల్ ఫోన్ టవర్లు వంటి అంశాలు పిచ్చుకల సంఖ్య తగ్గడానికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. మొబైల్ ఫోన్ టవర్ల నుండి వచ్చే విద్యుదయస్కాంత వికిరణం (ఎలెక్ట్రో మ్యాగ్నెటిక్ రేడియేషన్) ఊర పిచ్చుకల జనాభాను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. దీర్ఘకాలం పాటు అధిక-స్థాయి రేడియో ఫ్రీక్వెన్సీ రేడియేషన్ (ఆర్ఎఫ్ఆర్)కు గురికావడం వలన పునరుత్పత్తి అవకాశాలు క్షీణించడంతో పాటు గుడ్లు మరియు పిండాలపై ప్రతికూల ప్రభావం కలిగిస్తాయి. విద్యుదయస్కాంత క్షేత్రాలు పిచ్చుకల పయనాన్ని మరియు గూడు కట్టుకునే ప్రవర్తనకు అంతరాయం కలిగిస్తాయని, దీని కారణంగా అధిక రేడియేషన్ ఉన్న ప్రాంతాలలో ఇవి నివసించే అవకాశం తక్కువగా ఉంటుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

**మొహమ్మద్ దిలావర్ చొరవ:**
నేచర్ ఫరెవర్ సొసైటీ ఆఫ్ ఇండియా ఫ్రాన్స్‌కు చెందిన ఎకో-సిస్ యాక్షన్ ఫౌండేషన్‌తో కలిసి ఈ చొరవను ప్రారంభించింది. ఈ సంస్థ స్థాపన వెనుక వాతావరణ పరిరక్షకుడు మరియు పక్షి ప్రేమికుడు మొహమ్మద్ దిలావర్ యొక్క అంకితభావం ఉంది. 2008లో, ది టైమ్ మ్యాగజైన్ అతన్ని "పర్యావరణ హీరోలలో" ఒకరిగా పేర్కొంది. మహమ్మద్ దిలావర్ తన బాల్యం ఎక్కువగా నాసిక్‌లోని అమ్మమ్మ వాళ్ళింట్లో గడిచిందని, అక్కడ వారి ఇంటి చుట్టూ వందలాది ఊర పిచ్చుకలను (పాసర్ డొమెస్టికస్) చూసేవాడినని అక్కడ పిచ్చుకలు మరియు రాబందులు సాధారణ సందర్శకులుగా ఉండేవని ఆయన గుర్తుచేసుకున్నాడు. పిచ్చుకలు టెలివిజన్ యాంటెన్నాల పైన, ఇంటి వెలుపల విద్యుత్ తీగలపై విహరిస్తూ ఇంటి లోపల కూడా గూళ్ళు నిర్మించుకునేవి అని ఆయన తెలిపాడు. 2005లో, అతను నాసిక్‌లోని ఆర్ వై కె కాలేజ్ ఆఫ్ సైన్స్‌లో పర్యావరణ అవగాహన విభాగానికి అధిపతిగా పనిచేస్తున్న సమయంలో, భారతదేశంలో రాబందులు విపత్కర క్షీణతను చూస్తున్న సమయంలోనే, యుకెలో పిచ్చుకల క్షీణతపై ఒక విద్యార్థి రూపొందించిన ప్రాజెక్టును చూసినప్పుడు అది అతన్ని నిశితంగా ఆలోచింపజేసింది. ఆ ప్రాజెక్ట్‌ను చదివిన అతడు భారతదేశంలో రాబందులు కూడా అదే దుస్థితిలో పయనిస్తున్నాయని భావించాడు. దిలావర్ పిచ్చుకలను సంరక్షించడానికి నిధులు సేకరించే దిశగా పని చేయడం ప్రారంభించాడు. అయితే, మొదట్లో ప్రజలు పిచ్చుకల వలన పర్యావరణ పరిరక్షణకు ఎలాంటి ప్రయోజనం ఉండదని భావించారు. కానీ ఇది ఎంతమాత్రం నిజం కాదు. భారతదేశంలో పులుల వంటి వన్య ప్రాణుల సంరక్షణ పట్ల అపారమైన జ్ఞానం మరియు ఆసక్తి ఉన్నప్పటికీ, సాధారణ ఊర పిచ్చుకలను సంరక్షించడంపై ప్రజల్లో పెద్దగా ఆసక్తి లేదు. నగరాల్లో మునుపటి లాగా ఊర పిచ్చుకల ఉనికి లేదని వాటి జనాభా వేగంగా క్షీణిస్తున్నదని అతను గమనించినప్పటికీ, వాటి జనాభాపై ఎటువంటి చారిత్రక గణాంకాలు అందుబాటులో లేవన్న విషయాన్ని గ్రహించాడు. అంతేకాదు, పిచ్చుకలు అంతరించిపోతున్న జాతి కాదు కాబట్టి వాటిపై ఆసక్తి మరియు క్షీణతను అరికట్టేందుకు అవసరమైన కృషి జరగడం లేదు అని ఆయన అభిప్రాయం. పిచ్చుకల గురించి వీలైనంత ఎక్కువ సమాచారాన్ని సేకరించడం మరియు మానవ నిర్లక్ష్యానికి బలైపోతున్న ఈ పక్షి గురించి ప్రజలతో పాటు విధాన రూపకర్తలలో అవగాహన కల్పించాలని దిలావర్ సంకల్పించాడు. 2005లో, దిలావర్ సాధారణ పక్షి జాతులను సంరక్షించే నేచర్ ఫరెవర్ సొసైటీ (ఎన్ఎఫ్ఎస్) అనే లాభాపేక్షలేని సంస్థను ప్రారంభించాడు. దిలావర్ మరియు అతని సంస్థ పిచ్చుకలపై పరిశోధన చేయడమే కాకుండా, పౌరులు ఆ పక్షిని జాగ్రత్తగా చూసుకోవాలని ప్రోత్సహించడానికి ప్రయత్నించారు.



**పిచ్చుకల లక్షణాలు:**
ఈ అందమైన చిన్న పక్షుల శాస్త్రీయ నామం పాసర్ డొమెస్టికస్. ఇవి సగటున 16 సెంటీమీటర్ల ఎత్తు, 21 సెంటీమీటర్ల రెక్కల వెడల్పు మరియు 25-40 గ్రాముల బరువు కలిగి ఉంటాయి. పిచ్చుకలు సాధారణంగా స్నేహశీలియైన పక్షులు. హౌస్ స్పారో (పాసర్ డొమెస్టికస్), పాసెరిఫార్మ్స్ ఆర్డర్ మరియు పాసెరిడే కుటుంబానికి చెందినది. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్సర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయుసిఎన్) యొక్క రెడ్ లిస్ట్‌లో "అతి తక్కువ ఆందోళనకరమైన" జాబితాలో చేర్చబడ్డాయి. ఇది ఒక సామాజిక జాతి, 8 నుండి 10 సమూహాలలో కనిపిస్తుంది, ఒకదానితో ఒకటి సంభాషించడానికి కిలకిలలాడుతూ మరియు కబుర్లు చెబుతుంది. ఇవి తరచుగా చిన్న సమూహాలలో, ప్రజలకు దగ్గరగా నివసిస్తాయి. భవనాలలోని రంధ్రాలు లేదా పగుళ్లలో గూడు కట్టుకోవడానికి ఇష్టపడతాయి. వాస్తవానికి, అవి శతాబ్దాలుగా మానవులతో సహ జీవనం చేస్తూ కింద పడిన ధాన్యం మరియు ఆహార అవశేషాలను తమ ఆహారంగా స్వీకరిస్తుంటాయి. సాధారణంగా ఇవి గుంపులు గుంపులుగా ఎగరడాన్ని మనం గమనిస్తుంటాము. ఊర పిచ్చుకలు చిన్న రెక్కలు కలిగి ఉండడంతో ఇతర పక్షుల లాగా బలంగా ఎగరలేవు. కాబట్టి అవి వృక్షసంపదకు దగ్గరగా ఉండటానికి ఇష్టపడతాయి. వేటాడే జంతువు కనిపించినట్లయితే, అవి రక్షణ కోసం పరుగెత్తడానికి ఎప్పుడు సిద్ధంగా ఉంటాయి. సాధారణంగా ఏడాది పొడవునా వినిపించే ఊర పిచ్చుకల అరుపులు, వసంతకాలంలో ఎక్కువగా వినే అవకాశం ఉంటుంది. మానవులతో కలిసి నివసించడానికి బాగా అలవాటు పడ్డ ఊర పిచ్చుకలు పళ్ళ తోటలు మరియు ఉద్యానవనాలలో క్రమం తప్పకుండా వస్తుంటాయి. పిచ్చుకలు సాధారణంగా అడవిలో 2 నుండి 5 సంవత్సరాల వరకు జీవిస్తాయి. వాటి సగటు ఆయుర్దాయం సుమారు 3 సంవత్సరాలు.

**పిచ్చుకల వల్ల ఒనగూరే లాభాలు:**
పిచ్చుకలు వివిధ రకాల విత్తనాలను వ్యాప్తి చేయడం ద్వారా జీవవైవిధ్యానికి ఎంతగానో సహాయపడతాయి. పిచ్చుకలు మన పర్యావరణ వ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అవి ఎక్కువగా తిస్టిల్, కలుపు మరియు పొద్దుతిరుగుడు విత్తనాలను తింటాయి. అంతేకాకుండా, కొన్నిసార్లు పండ్లు మరియు బెర్రీలను కూడా తింటాయి. అవి చెట్ల నుండి ఆహారం తీసుకున్నప్పుడు, అందులోని విత్తనాలను చెట్టు నుండి దూరంగా ఉండే ప్రదేశాలలో కూడా వెదజల్లుతాయి. ఈ చర్య ద్వారా, పిచ్చుకలు అనేక చెట్లు, మొక్కల వ్యాప్తి మరియు మనుగడకు మాత్రమే కాక మన పర్యావరణ వ్యవస్థ యొక్క పునరుత్పత్తికి సహాయపడతాయి. కానీ ఆవాస నష్టం, పట్టణీకరణ మరియు వ్యవసాయంలో మార్పుల కారణంగా వాటి సంఖ్య గణనీయంగా అంతరించిపోతోంది. పెరుగుతున్న శబ్ద కాలుష్యం కారణంగా, అవి పట్టణ ప్రాంతాల నుండి దూరంగా తరలి వెళ్ళడంతో పట్టణ ప్రాంతాల్లో వాటి సంఖ్య ప్రమాదకర రీతిలో క్షీణిస్తోంది. పర్యావరణ పరిరక్షణలో పిచ్చుకల సహకారాన్ని గుర్తించిన ఢిల్లీ మరియు బీహార్ రాష్ట్రాలు సాధారణ 'పిచ్చుక'ను తమ రాష్ట్ర పక్షిగా గుర్తించడం గమనార్హం. మానవజాతితో సహజీవనం చేస్తూ పర్యావరణ పరిరక్షణకు తమ శక్తి కొద్దీ దోహదపడే హితైషులైన ఈ చిన్ని పిచ్చుకలను ఐయుసిఎన్ యొక్క "అతి తక్కువ ఆందోళనకరమైన" జాబితా నుండి "అంతరించిపోతున్న జాతి" జాబితాలోకి వెళ్ళకుండా చూసే బాధ్యత నాది, మీది, మనందరిది.

**యేచన్ చంద్ర శేఖర్**
**మాజీ రాష్ట్ర కార్యదర్శి**
**ది భారత్ స్కౌట్స్ & గైడ్స్, హైదరాబాద్**
✆ 8885050822

# అమీన్‌పూర్‌లో వైభవంగా ఉగాది వేడుకలు

**-పంచాంగ శ్రవణంలో పాల్గొన్న మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**





**అమీన్‌పూర్, మార్చి 19(నినాదం):** మండలంలోని తెలుగువారి నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అమీన్‌పూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయం మరియు శ్రీ దుర్గ భవాని మాత సహిత శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలతో కలిసి ఆయన స్థానిక ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం, హనుమాన్ దేవాలయ అర్చకులు నూతన సంవత్సర పంచాంగ ఫలితాలను వివరించారు. ఆదాయ వ్యయాలు: ఈ ఏడాది ప్రజల రాబడి, ఖర్చుల వివరాలను, గ్రహ గతులను పంతులు వివరించారు. రాజపూజ్యం - అవమానం: సమాజంలో జరగబోయే పరిణామాలు, వర్షపాతం, వ్యవసాయాభివృద్ధి గురించి పండితులు తెలిపిన వివరాలను పాండురంగారెడ్డి, గ్రామ పెద్దలు ఆసక్తిగా విన్నారు. గ్రామ క్షేమం: అమీన్‌పూర్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. "ప్రకృతిలో వచ్చే మార్పులకు చిహ్నమైన ఉగాది పండుగను మన గ్రామ పెద్దలతో కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉంది. పండితులు చెప్పిన పంచాంగం ప్రకారం ఈ ఏడాది అందరికీ మేలు జరగాలని కోరుకుంటు, అమీన్‌పూర్ ప్రజల జీవితాల్లో ఈ నూతన సంవత్సరం కొత్త వెలుగులు నింపాలి," అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, కొల్లూరి చంద్రకళ గోపాల్, మాజీ కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరి యాదగిరి, తలారి యాదగిరి, తుమ్మల విష్ణువర్ధన్ రెడ్డి, తుమ్మల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల ప్రతాపరెడ్డి, నల్ల మాధవ్ రెడ్డి, నల్ల గోవర్ధన్ రెడ్డి, ధాకనోల రాజేశ్వర్ రెడ్డి, తమ్మల్లి శ్రీనివాస్, సుంకరి జ్ఞానేశ్వర్, తుమ్మల దేవేందర్ రెడ్డి, పల్లె వేంకటేష్, అమీన్‌పూర్ గ్రామ పెద్దలు, భక్తులు మరియు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అశ్వాపురంలో రంజాన్ తోఫా పంపిణీ

**ప్రేమ, సహనానికి ప్రతీక రంజాన్**

**తహసీల్దార్ మణిదర్**



**అశ్వాపురం, మార్చి 19 (నినాదం):** అశ్వాపురం మండల కేంద్రంలోని జామా మసీద్ వద్ద గురువారం పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తహసీల్దార్ మణిదర్ ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. మొత్తం 120 కుటుంబాలకు ఈ సహాయాన్ని అందజేసి పండుగ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మణిదర్ మాట్లాడుతూ మతభేదాలు లేకుండా అందరూ పరస్పర గౌరవం, సౌభ్రాతృత్వంతో జీవించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. రంజాన్ పండుగ ప్రేమ, సేవాభావం, సహనం వంటి ఉన్నత విలువలను తెలియజేస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తాయని అన్నారు. మండలంలోని మసీదుల అభివృద్ధి, అవసరాల కోసం ప్రభుత్వం రూ.50 వేల నిధులు విడుదల చేయడంపై మసీద్ కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం సర్పంచ్ బానోత్ సదర్ లాల్, ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షుడు ఎస్.కె. ఖదీర్, జామా మసీద్ కమిటీ సభ్యులు షబ్బర్, హుస్సేన్, బాజీ వహీద్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్‌ను ఘనంగా నిర్వహించుకోవాలి
## రంజాన్ తోఫా పంపిణీ చేసిన వెంకటరత్నం..!



**పాలేరు మార్చి 19( నినాదం):** రంజాన్ పండుగ ను ప్రతీ ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకోవాలని వెలగపూడి వెంకటరత్నం సూచించారు. ప్రతీ ఏటా మాదిరిగానే రంజాన్ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా ను పంపిణీ చేశారు. బుధవారం ముస్లిం పెద్దల సమక్షంలో రంజాన్ తోఫా కిట్ల ను అందించారు. ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ముస్లిం పెద్దలు వెంకటరత్నం ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రంజాన్ మాసం మత సామరస్యానికి ప్రతీక అన్నారు. రంజాన్ పరస్పర గౌరవాన్ని పెంపొందించే పర్వదిమని పేర్కొన్నారు. రంజాన్ పవిత్రత ను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండీ.వాజీద్, ముస్లిం పెద్దలు ఎస్.కె.జమాల్, షేక్ సత్తార్, రహిం, మహమ్మద్ జాన్, ఫరీద్, షేక్ సలాం, అజీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో ఉగాది వేడుకలు..!



**పాలేరు మార్చి 19( నినాదం):** మండలం లోని వివిధ గ్రామాలలో ఉగాది పండుగ సందర్భంగా బుధవారం తెల్లవారు జామునుంచే దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక రామదాసు ధ్యాన మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచాగ శ్రవణం కార్యక్రమం ను తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు హజరయ్యారు. ఉగాది పచ్చడి ని అందించారు. ఈ కార్యక్రమంలో పూజారి సామిత్రి రమేష్, విద్వత్ కళాపీఠం ప్రతినిధులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, రాధాకృష్ణమూర్తి, మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు వంగవీటి పవన్. సామాల కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు ఈగ అనిల్కుమార్, కనమర్లపూడి శ్రీధర్. అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు. మండలం లోని చెరువుమాధారం, రాజేశ్వరపురం, బోదులబండ తదితర గ్రామాలలో దేవాలయాలలో 'భక్తులతో సందడి నెలకొంది.

## అంతర్రాష్ట్ర ఎద్దుల బండి గిరక పోటీలు



**అమరచింత, మార్చి 19, (నినాదం):** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో గురువారం స్థానిక బస్టాండ్ లో రైతులు అంతర్రాష్ట్ర ఎద్దుల బండి గిరిక పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ రవి ప్రారంభించారు. పోటీలలో వివిధ ప్రాంతాల నుండి 18 ఎద్దుల జతలు పాల్గొన్నాయి. ప్రతి పోటీదారునికి నిర్వాహకులు ఐదు నిమిషాల సమయాన్ని కేటాయించారు. నారాయణపేట జిల్లా లోకపల్లి రాజశేఖర్ కు చెందిన ఎద్దులు ఐదు నిమిషాల వ్యవధిలో 92 అడుగుల దూరాన్ని లాగి మొదటి బహుమతిని కైవసం చేసుకున్నాయి. రెండవ బహుమతి మనపురం ధర్మారెడ్డి గద్వాల జిల్లా, మూడవ బహుమతి శివప్ప కేటి దొడ్డి గద్వాల, నాల్గవ బహుమతి గుడిసే రంగప్ప మాగనూరు, ఐదవ బహుమతి సాకలి దరప్ప గద్వాల కు చెందిన ఎద్దులు గెలుచుకున్నాయి. విజేతలకు మునిసిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ రవి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాధవి తిరుమలేష్ మాజీ కౌన్సిలర్ మంగ లావణ్య, అరుణ్ కుమార్ కేజీ మహేందర్ రెడ్డి జింక రవి దామోదర్ శ్యాం కుమార్ ప్రకాశం తో పాటు నిర్వాహకులు వెంకటేష్ రమేష్ తిరుపతి పాల్గొన్నారు.

## గేట్ 2026లో అభిరామ్ ప్రతిభ

### ఆల్ ఇండియా 137వ ర్యాంక్ సాధన



**చింతపల్లి, మార్చి 19(నినాదం) :** దేవర కొండ నియోజకవర్గం లోని నేరేడుగొమ్ము మండల కేంద్రానికి చెందిన ప్రతిభావం తుడు కొల్లె అభిరామ్ గేట్ 2026లో అద్భుత ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా స్థాయిలో 137వ ర్యాంక్ సాధించారు. ఆయన 62.67 మార్కులు సాధించి 787 గేట్ స్కోర్ పొందడం విశేషం. అభిరామ్ గ్రామం నేరడు గొమ్ము కాగా, గత 10 సంవత్సరాలుగా దేవరకొండలో నివసిస్తున్నారు. ఆయన తండ్రి వేణు ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తుండగా, తల్లి సరిత టీ.జి. మోడల్ స్కూల్‌లో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. అభిరామ్ తన ప్రాథమిక విద్యను దేవరకొండలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో పూర్తి చేశారు. అనంతరం హైదరాబాద్‌లోని శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్మీడియట్ చదివి, ఆంధ్రప్రదేశ్‌లోని తాడేపల్లిగూడెంలో ఉన్న ఎన్పిటి ఇంజి నీరింగ్ కళాశాలలో బి.టెక్ పూర్తిచే శారు. సాధారణ కుటుం బం నుండి వచ్చిన అభిరామ్ కృషి, పట్టుదలతో దేశస్థాయిలో మెరుగైన ర్యాంక్ సాధించడం అభినందనీయం.

## జ్యోతినగర్‌లో శివాలయ పునర్నిర్మాణానికి శ్రీకారం

**-హంపి పీఠాధిపతి స్థల పరిశీలన, హామీ అమలుపై చర్యలు వేగవంతం**



**కరీంనగర్, మార్చి 19(నినాదం):** కరీంనగర్ నగరంలోని 50వ డివిజన్ పరిధిలో జ్యోతినగర్ కేడీఆర్ పార్కులో ఉన్న శిథిలావస్థలోని శివాలయ పునర్నిర్మాణానికి చర్యలు ప్రారంభమయ్యాయి. హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారు స్థానికులతో కలిసి స్థలాన్ని పరిశీలించి, పునర్నిర్మాణంపై చర్చించారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికల సమయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్థానికుల అభ్యర్థన మేరకు, కార్పొరేటర్‌గా బోయినపల్లి ప్రవీణ్ రావును గెలిపిస్తే శివాలయాన్ని పునర్నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ అమలులో భాగంగా, పీఠాధిపతి సందర్శన సందర్భంగా ప్రవీణ్ రావుతో కలిసి పార్కును సందర్శించి పనులపై చర్చించడం జరిగింది. శివాలయ పునర్నిర్మాణానికి సంబం ధించి త్వరలోనే కార్యాచరణ ప్రారంభమయ్యే అవకాశముంది.

## పెద్దమ్మ గుడిలో ఘనంగా ఉగాది వేడుకలు






**మల్హర్, మార్చి 19 (నినాదం):** మల్హర్ మండల కేంద్రంలోని తాడిచెర్ల పెద్దమ్మ గుడిలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ముద్రవేని సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ సందర్భంగా పెద్దమ్మ తల్లికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు సంతోష్ నేతృత్వంలో హనుమాన్ భక్తులచే పూజలు, హోమాలు నిర్వహించబడినాయి. అనంతరం పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులకు ఉగాది పచ్చడి, తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ పెద్దలు, యూత్ నాయకులు, కులస్థులు, స్థానిక ప్రజలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఆరోగ్యకరం... నింబ కుసుమ సేవనం



వేప పువ్వు గుణ వంతమైన ఓషధి. రక్తాన్ని శుద్ధి చేసి, వృద్ధి పరిచే గుణం కలిగి ఉంటుంది. వైద్యానికి చాలావరకు ఉపయోగించే వేప చెట్టుకు ప్రాధాన్యత ఉంది. వృక్ష సర్వాంగాలు వైద్యానికి ఉపయుక్తాలే. ప్రధానంగా రోగ క్రిమి నాశని (యాంటీ బయాటిక్) గా వాడటం కద్దు. మానవునికి ఆరోగ్య ప్రదాయిని అయిన వృక్ష రాజా లలో వేప ముఖ్యమైనది. స్వర్గలోకంలో ని "ూఎఎతీశంఖు" వృక్షం యొక్క అంశతో, భూలోకాన "వేపచెట్టు" పుట్టిందని, మహారాష్ట్ర సంప్రదాయక విజ్ఞానం స్పష్ట పరుస్తున్నది. ప్రాణవాయువు మూలాధారమైన వేప వృక్ష గాలి ఆరోగ్య ప్రధానమైనదని, విజ్ఞాన శాస్త్రం స్పష్టం చేస్తున్నది. వేపపువ్వు, వేప ఆకు రెండూ ఉపయోగకరమైనవి. ఆయుర్వేద వైద్యులు వేపాకు విరివిగా వాడతారు. చర్మవ్యాధులకు పచ్చి వేపాకు నలుగు పెడతారు. అమ్మవారి జబ్బులలో రోగులకు, ఆకులు దట్టంగా ఉండే వేప రొట్ట వాడుతారు. వ్యాధులు సోకకుండా, ఇళ్ళ ముంగిళ్ళలో వేపాకు తోరణాలు కడుతుండడం, సర్వత్రా దర్శనమిచ్చే దృశ్యం. వసంత రుతువు సంబంధిత పర్వదినమైన ఉగాదినాడు దొరికే వేప పువ్వు వాడమనే పెద్దల ఉద్దేశం, ప్రాప్త కాలజ్ఞతకు నిదర్శనం. ఆ ఆచారమే సంప్రదాయ సిద్ధం, స్తవనీయం, సర్వోత్తమం. ప్రకృతి ఆరాధనకు పెరు మోసిన మన పెద్దలు, రుతు సంబంధమైన ఆయా పండుగల కార్యకలాపాలలో, ఆయా రోజులలో లభ్యమయ్యే, ప్రకృతి పదార్థాలకు, వేదాంతార్థంతోకలిపి ప్రాధాన్యత కల్పించారు. రాగల కష్టాలను, సుఖాలను అనుభవించడానికి, సంసిద్ధంగా ఉంటామని సూచించడానికి, "ఉగాది" నాడు, "నింబ కుసుమ భక్షణం", "పచ్చడి సేవనం" విధిని కల్పించారు. వేప చెట్టుకు వృక్ష శాస్త్ర నామం ఎవశ్రీఖు ఖఝుఎఅతీఝుఎ్ట్ఝు అని. ఇందులో ఎవశ్రీఖు అన్నది గ్రీకు పదం. ఖఝుఎఅతీఝుఎ్ట్ఝు అన్నది పారశీక తద్భవం. పారశీక భాషలో వేప చెట్టుకు, ఎవశ్రీఖు ఖఝుఎఅతీఝుఎ్ట్ఝు అని పేరు. దీనికి ఉత్తమ వృక్షం అని అర్థం పంచాంగంలో "నింబ కుసుమ భక్షణం" అని ఉన్నా, "ధర్మసింధువు" ఈ పర్వపు ఆచరణ విధానంలో "నింబ పత్రాషనం" అని ఉంటుంది. దీనినిబట్టి ఉగాదినాడు వేపాకు తినాలని స్పష్టమవుతున్నది. పువ్వైనా, ఆకైనా, వేప చెట్టుకు సంబంధించినవి సేవించడం ఉగాది విధాయక కృత్యాలలో ఒకటిగా మత గ్రంథాలు తెలుపుతున్నాయి. పొరుగు వారైన కర్ణాటక వారు అరవ వారు, ఉగాది రోజులు వేరైనా, ఆనాడు ప్రత్యేకంగా వేప వాడతారు. తెలుగువారితో సంపర్కం ఉన్న తావులలో వారిలాగే వేప పువ్వులు ఉగాది పచ్చడికి వినియోగిస్తారు. ఇక మాళవ, మహారాష్ట్ర, వంగ దేశస్తులు ఉగాది నాడు వేపపువ్వు కాకుండా వేపాకులను వాడతారు. మాళవ దేశస్థులు ఉగాది నాడు, వేపాకులను ముద్దగా నూరి సేవిస్తారు. వంగ దేశస్థుల ఉగాది తెలుగు వారి కంటే నెల రోజుల అనంతరం రావడం చేత, వేపపువ్వు అప్పటికి అరుదుగా లభించే కారణంగా వేపాకు వాడతారు. తెలుగునాట ఉగాది నాటికి వేపచెట్లు, ముమ్మరంగా పోతపోసి ఉంటాయి. అందుకే మన పూర్వీకులు వేప వృక్ష సంబంధిత కొత్త చిగుళ్ళను ఉగాది పర్వదినాన తినడాన్ని నిర్ణయించారు. వేప పువ్వు పచ్చడి ఉగాది నాడు మాత్రమే తినడమే కాదు, దాని లభ్యతను బట్టి విశేషంగా సేకరించి, ఎండబెట్టి ఉంచుకొని, ఏడాది పొడుగునా వేయించుకుని కూరలో, పచ్చడి గానో చేసుకుని, దానితో చారు కాచుకొని సేవిస్తూ, రక్తశుద్ధి, రక్త వృద్ధిని కలిగించుకోవడం, ఆరోగ్య కాముకుల ఆచరణ. "ఉగాది పండుగ నాడు ఏమి చేస్తే, ఏడాది పొడవునా అదే చేస్తుంటారు" అనే నానుడి, వేపపువ్వు వాడకం విషయంలో వాస్తవమే అనిపిస్తుంది.



-రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,
కాలమిస్ట్...944059549

## శ్రీరామ్ యువసేన ఆధ్వర్యంలో ఇంటింటికి జెండా



**ధర్మారం మార్చి 19 (నినాదం) :** శ్రీరామ్ యువసేన ఆధ్వర్యంలో ఈరోజు ఇంటింటికి జెండా కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు మందపల్లి గంగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు ముందుగా స్థానిక పూజారి హరీష్ కు ఆంజనేయస్వామి ఆలయంలో స్వాముల సమక్షంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నూతన సంవత్సర వేల స్థానిక గ్రామ యువకులు ఇంటింటా జెండా కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు అనంతరం అధ్యక్షులు గంగరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్క హిందువు మన యొక్క సాంప్రదాయాన్ని కాపాడుకు ని, ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ యువకులు స్వాములు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు ప్రోత్సాహం అందించిన సర్పంచ్



**ధర్మారం మార్చి 19 (నినాదం) :** గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని సదుద్దేశంతో పత్తిపాక సర్పంచ్ మందల శ్రావణి హరీష్ , నామాపూర్ లో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనే క్రీడాకారులకు ఎంట్రీ ఫీజు కొరకు ఈరోజు తమ వంతు సహాయంగా 2000 రూపాయలను అందిం చారు. గ్రామ క్రికెట్ జట్టు తరఫున వారికి క్రీడాకారులు యువకులు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## మండలంలోని గ్రామాల్లో ఉగాది వేడుకలు



**చింతపల్లి, మార్చి 19 (నినాదం) :** తెలుగు కొత్త సంవత్సరం అయిన ఉగాది పండుగను మండలంలోని అన్ని గ్రామా ల్లో ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధల తో, ఉత్సాహంగా ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారు జామునే ఇళ్ల ముందర ముగ్గులు వేయడం, కొత్త బట్టలు ధరించడం, దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. గ్రామాల్లో మహిళలు ఉగాది పచ్చడి తయారు చేసి కుటుంబ సభ్యులతో పంచుకున్నారు. పచ్చడిలోని ఆరు రుచులు జీవితంలోని సుఖదుఃఖాలను సూచిస్తాయని పెద్దలు వివ రించారు. పిల్లలు, యువత సాంప్రదాయ ఆటలు, సాంస్కృతిక కార్యక్ర మాలతో వేడుకలకు మరింత శోభ చేకూర్చారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు గ్రామస్థులకు ఉగాది శుభాకాంక్షలు తెలియ జేస్తూ, కొత్త సంవత్సరం అందరికీ సంతోషం, ఐశ్వర్యం తీసుకురావాలని ఆకాంక్షించారు. దేవాలయాల్లో పంచాంగ శ్రవణం నిర్వహించి కొత్త సంవత్సర ఫలితాలను వినిపించారు. మండల కేంద్రంలోని శ్రీ గట్టుపతి వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు ఆదిత్య సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో శ్రీరామనవమి ఉత్సవాలను ఎంతో ఘనంగా ప్రారంభించారు. అనంతరం స్థానిక శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సత్యనారాయణ శర్మ, కిరణ్ కుమార్ శర్మలు పంచాంగ శ్రవణం చేశారు. మొత్తం మీద మండలంలోని గ్రామాలు పండుగ వాతావరణంలో మునిగి తేలుతూ, ఆనందోత్సాహాలతో తెలుగువారి నూతన సంవత్సరాదిని ఘనంగా జరుపుకున్నాయన్నారు.

## పేద మైనార్టీల కష్టసుఖాల్లో అండగా ఉంటాం

**-తోఫాల పంపిణీలో రాష్ట్ర మంత్రి అడ్లూరి**



**కరీంనగర్, మార్చి 19 నినాదం:** పేద ముస్లీం మైనార్టీల కష్టసుఖాల్లో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నా రు. గురువారం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాం పల్లి ఎస్ ఆర్ గార్డెన్ లో ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మారం, ఎండపల్లి, గొల్లపల్లి, పెగడపల్లి, వెల్గటూర్ మండలాలకు చెందిన ముస్లీంలకు రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందులో పాల్గొని రంజాన్ తోఫాలను మంత్రి అడ్లూరి పంపిణి చేశారు. ధర్మపురి నియోజకవర్గంలోని ముస్లీం సోదరు లకు 2050 మందికి రంజాన్ తోఫా లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ధర్మపురి పట్టణంలోని మజీద్ లు, ఈద్గా మరియు ఖాబ్రాస్తాన్ అభివృద్ధి కి రూ.51లక్షలు కేటాయించిన ట్లు, రాబోయే రోజుల్లోనియోజక వర్గంలోని ముస్లీంల మసీదుల అభివృద్ధి కోరకు అవసరమైన నిధులు అందించడానికి సిద్ధం గా ఉన్నానని మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ముస్లీం సోదర సోదరీ మణులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, మండలాల నాయకులు పాల్గొన్నారు.

# విశ్వరహస్యాలను విడమర్చి చెప్పిన న్యూటన్

## నేడు సైన్స్ పితామహుడు సర్ ఐజాక్ న్యూటన్ వర్ధంతి

అధునిక సైన్సును కొత్త పుంతలు తొక్కించిన మహనీయుడు న్యూటన్. గణిత శాస్త్రంలోనూ అంతటి ప్రతిభాశాలి, ప్రభావశీలి మరొకరు లేరు. ఆయన కాలంలో ఆయనను ప్రకృతి తాత్వికులుగా పిలిచేవారు. మానవ ప్రపంచానికి విశ్వ రహస్యాలను విడమర్చి చెప్పిన "సర్ ఐజాక్ న్యూటన్" ఒక ఆంగ్ల భౌతిక, గణిత, ఖగోళ శాస్త్రవేత్త. ఆయన ఓ సిద్ధాంత కర్త, తత్వవేత్త కూడా. ప్రకృతి సిద్ధమైన తత్వ శాస్త్రం సైన్సుగా ఎలా పరిణామం చెందిందన్న అంశంపై చేసిన ఎనలేని కృషికిగానూ ఆధునిక ప్రపంచం ఆయనను "సైన్సు పితామహుడు"గా కీర్తించింది. ప్రపంచం లోనే మేటి శాస్త్రవేత్తల్లో ఒకరిగా పేరు తెచ్చుకున్నారు. ఈ రోజు అంతరిక్షంలోకి రాకెట్లలో రివ్వున దూసుకెళ్తున్నామంటే, అందుకే న్యూటన్ ప్రతిపాదించిన సిద్ధాంతాలే కారణం.



విశ్వ రహస్యాలను మానవాళికి విశ్లేషించి చెప్పిన న్యూటన్ జనవరి 4, 1643వ సంవత్సరంలో ఇంగ్లండ్‌కు దగ్గర్లో గల ఉల్‌తోప్ అనే గ్రామంలో ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు.

న్యూటన్ చిన్నప్పుడు స్కూల్లో చదువుకంటే ఇతర సైన్సు పుస్తకాలు చదవటం, పెద్ద వస్తువుల్ని చూసి వాటినే చిన్న సైజులో తయారు చేయటం లాంటి పనులు చేస్తుండేవారు. అలా చిన్న చిన్న మిషన్లు, నీటి గడియారం, ఎండలో పనిచేసే గడియారం లాంటివి కూడా ఆయన తయారు చేశారు. ఆయన చేతిలో రూపుదిద్దుకున్న ఈ వస్తువులన్నీ ఇప్పటికీ లండన్ రాయల్ సొసైటీ మ్యూజియంలో భద్రంగా ఉన్నాయి.

గణితంలో న్యూటన్ పట్ల ఎంతో ఆసక్తి చూసిన ఒక ఉపాధ్యాయుడు, న్యూటన్ ను ఉన్నత విద్యను అభ్యసించడానికి విశ్వ విద్యాలయానికి పంపండని న్యూటన్ తల్లికి గట్టిగా చెప్పారు. ఆ ఉపాధ్యాయుడు న్యూటన్ విద్యకు అయ్యే ఖర్చును భరించటానికి అంగీకరించారు. న్యూటన్ జూన్ 1661 లో ఉన్నత విద్య కోసం కేంబ్రిడ్జ్ విశ్వ విద్యాలయంలో చేరిన న్యూటన్.. గణిత, భౌతిక, ఖగోళ శాస్త్ర పరిశోధనలపై మక్కువ పెంచుకున్నారు. చిన్నతనంలో చెట్టు నుంచి రాలిన యాపిల్‌ను గమనించిన న్యూటన్ అందుకు కారణాన్ని అన్వేషించే క్రమంలో గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. లైబ్రరీ లో చాలా సమయం అతను పుస్తక పఠనంలో గడిపేవారు. పూర్తి సమయం లెక్కలు మరియు భౌతిక శాస్త్రం అభ్యాసానికే వినియోగించారు. ఒక్కొక్కసారి తిండి నిద్ర కూడా మరిచే వారు. న్యూటన్ యూనివర్సిటీలో గ్రీకు, లాటిన్, హిబ్రు భాషలను, లాజిక్, జ్యామితి మరియు త్రికోణమితి లను ఎంచుకున్నారు. లైబ్రరీలో న్యూటన్ తరచుగా మేధావులైన కెప్లర్ మరియు ఇతరులు రాసిన / తయారు చేసిన గొప్ప ప్రయోగాలపై అధ్యయనం చేసేవారు. ఆ తరువాత అక్కడే ప్రొఫెసర్‌గా నియమితుడైన న్యూటన్, 1667లో పరావర్తన దూరదర్శినిని నిర్మించి సంచలనం సృష్టించారు. ప్రొఫెసర్ న్యూటన్ విశ్లేషణాత్మక జ్యామితి, బీజగణితం, మరియు క్యాల్కులస్ రంగాలమీద తన దృష్టి సారించారు. బైనామినల్ సిద్ధాంతం, అనంతం సిరీస్ విస్తరణ కోసం కొత్త పద్ధతులు, టశ్రీబఱఅశీఅం యొక్క ప్రత్యక్ష మరియు విలోమ పద్ధతులు -- ఇవీ ఆ కాలంలో ఆయన చేసిన ప్రధాన ఆవిష్కరణలు. న్యూటన్ 1665 నుండి 1666 వరకు కాంతి అధ్యయనం మీద దృష్టి కేంద్రీకరించారు.

భూమి, చంద్రుడు, గ్రహాలు, సూర్యుడు సహా విశ్వంలోని వస్తువులపై గురుత్వ శక్తి ఎలా పని చేస్తుందో వివరిస్తూ విశ్వ గురుత్వ నియమాన్ని ప్రతిపాదిస్తూ, గమన సూత్రాలను నిర్వచించారు. గురుత్వాకర్షణ శక్తి గురించి, న్యూటన్ ప్రతిపాదించిన మూడు గమన నియమాల గురించి ప్రస్తావించారు. తరువాతి మూడు శతాబ్దాల పాటు భౌతిక ప్రపంచానికి సైన్సు దృక్కోణంగా వెలుగొందిన యాంత్రిక శాస్త్రానికి తరువాత ఆధునిక ఇంజనీరింగ్ కూ ఆయన పరిశోధన ఫలితాలే పునాదిగా ఉన్నాయి. ఏదైనా ఒక వస్తువు యొక్క గమనం, భూమి మీదైనా లేక ఇతర గ్రహాల మీదైనా ఒకే రకమైన నియమాల మీద ఆధారపడి ఉంటుందని నిరూపించారు. దీనికి ఆధారంగా కెప్లర్ నియమాలకూ మరియు గురుత్వాకర్షణ సిద్ధాంతాలకూ గల సామ్యాన్ని దృష్టాంతంగా చూపారు. దీంతో సూర్య కేంద్రక సిద్ధాంతంపై పూర్తిగా అనుమానం తొలిగి పోవడమే కాకుండా ఆధునిక సైన్సు అభివృద్ధి కొత్త పుంతలు తొక్కింది. విజ్ఞాన శాస్త్ర రంగం మీదకు ఐన్ స్టయిన్ వచ్చేదాకా మూడు దశాబ్దాల పాటు శాస్త్ర సామ్రాజ్యాన్ని ఏకఛత్రాధి పత్యంగా ఏలిన మేధావి ఐసాక్ న్యూటన్. ఇప్పటికీ ఆయన చలన సూత్రాలు కొన్ని పరిమితులకు లోబడి సజావుగా పనిచేస్తోనే ఉన్నాయి.

(1).మొదటి సూత్రము...
"బాహ్యబల ప్రయోగము లేనంత వరకు చలన స్థితిలో ఉన్న వస్తువు చలన స్థితిలోను, నిశ్చల స్థితిలో ఉన్న వస్తువు నిశ్చల స్థితిలోనూ ఉంటుంది". ఈ వస్తు ధర్మాన్ని జడత్వము అంటారు. (2).రెండవ సూత్రము... "ఒక వస్తువు ద్రవ్య వేగంలోని మార్పు ఆ వస్తువు పై ప్రయోగించిన బలానికి అనుపాతముగా ఉంటుంది. మరియు ఆ బలం ప్రయోగించిన దిశలో ఉంటుంది". (3).న్యూటన్ మూడవ నియమం..."చర్యకు ప్రతి చర్య సమనంగా ఉండి వ్యతిరేక దిశలో పనిచేయును".

భౌతిక శాస్త్ర భావనలను వివరిస్తూ "ప్రిన్సిపియా మేథమేటికా" అనే గ్రంథాన్ని రచించారు. కాంతిపై న్యూటన్ చేసిన పరిశోధనల ఫలితంగా "దృశాశాస్త్రం" పుట్టింది.
మూడు శతాబ్దాల పాటు భౌతిక ప్రపంచానికి సైన్సు దృక్కోణంగా వెలుగొందిన యాంత్రిక శాస్త్రానికి తరువాత ఆధునిక ఇంజనీరింగ్ కూ ఈ గ్రంథమే పునాది. ఏదైనా ఒక వస్తువు యొక్క గమనం, భూమి మీదైనా లేక ఇతర గ్రహాలమీదైనా ఒకే రకమైన నియమాల మీద ఆధారపడి ఉంటుందని నిరూపించారు. దీనికి ఆధారంగా కెప్లర్ నియమాలకూ, గురుత్వాకర్షణ సిద్ధాంతాలకూ గల సామ్యాన్ని దృష్టాంతంగా చూపారు.

ఆయనకు 1672లో రాయల్ సొసైటీ ఫెలోషిప్ లభించింది. అప్పటి వరకూ ప్రకృతి శాస్త్రంలో ఒక భాగంగా ఉన్న భౌతిక శాస్త్రాన్ని న్యూటన్ ఆవిష్కరణలు, సిద్ధాంతాల వల్ల ప్రత్యేక శాస్త్రంగా గుర్తించారు. అందుకే న్యూటన్‌ను "భౌతిక శాస్త్ర పితామహుడు" అంటారు. 1705లో బ్రిటిష్ ప్రభుత్వం "సర్" అని బిరుదునిచ్చి సత్కరించింది. ఇక అప్పటి నుంచి ఐజాక్ న్యూటన్ "సర్ ఐజాక్ న్యూటన్"గా పేరెన్నిక గన్నారు.
తరువాత కూడా ఎన్నో మైలు రాళ్లను అధిగమించిన న్యూటన్ తన 85 సంవత్సరాల వయస్సులో మార్చి 20, 1727న మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

## ఇంటింటి బంధువులు
# అందమైన బుల్లి ఊర పిచ్చుకలు

### నేడు "ప్రపంచ ఊరపిచ్చుకల దినం" సందర్భంగా..

**గ్రామీణ మానవ నాగరికతతో విడదీయరాని బంధాలను పెనవేసుకున్నాయి చలాకీ బుల్లి అందాల ఊర పిచ్చుకలు. ఇంటి కిటికీలు, బాల్కనీలు, పెరటి తోటలు, పూల చెట్లు, గేట్లు, చేదబాయి, పిట్టగోడల వెంట ఉదయమే దర్శనమిస్తూ ఆ ప్రాంతాలకు శోభను చేకూర్చుతుంటాయి అందమైన ఊర పిచ్చుకలు. గ్రామీణుల కుటుంబ సభ్యుల వలె ఇంటి చుట్టు తిరుగుతూ, ఎగురుతూ, కిలకలారావాలు చేస్తూ మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూ ప్రకృతి మాత నుదుటిని అందమైన బొట్టు వలె ఆనందాల విందులు వడ్డిస్తుంటాయి ఈ చిట్టి పక్షులు. నేటి ఆధునిక డిజిటల్ పోకడలతో ఊర పిచ్చుకల సంఖ్య తగ్గుతూ గ్రామాల్లో సహితం పలుచబడుతున్నాయి.**





ప్రకృతి చిట్టి పక్షి దూతకు నివాళులు : ఇలాంటి అద్భుత పక్షిజాతిని కాపాడుకోవాలనే నినాదంతో 'నేచర్ ఫర్‌ఎవర్ సొసైటీ' చొరవతో ప్రతి ఏట 20 మార్చిన "ప్రపంచ ఊరపిచ్చుకల దినం లేదా వరల్డ్ స్పారో డే"ను 2010 నుంచి పాటించడం ఆనవాయితీగా మారింది. జంతు ప్రేమికులు, పర్యావరణవేత్తలు, విద్యావంతులు, జీవవైవిధ్య హితవరులు, భాధ్యతగల పౌర సమాజం కలిసి ప్రతి ఏట ప్రపంచ ఊరపిచ్చుకల దినం వేదికగా వాటి పరిరక్షణ ప్రాధాన్యాన్ని వివరించడం, పిచ్చుకల పరిరక్షకులకు అవార్డులు ప్రదానం చేయడం జరుగుతుంది. 2026 ప్రపంచ ఊర పిచ్చుకల దినం ఇతివృత్తంగా "ప్రజలు – ఊర పిచ్చుకలు (పీపుల్ అండ్ స్పారో)" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది. విత్తనాల వ్యాప్తి, క్రిమికీటకాలుపట్ల నివారణ, పుష్ప ఫలదీకరణం లాంటి ప్రయోజనాలను కల్పిస్తున్న ఊర పిచ్చుకలను కాపాడకపోవడం మన కనీస కర్తవ్యం. ఊర పిచ్చుకలకు ఆహారంగా వరి గొలుసులు ఇళ్ల పందిళ్లకు, కిటికీలకు అమర్చటం, గింజలను వేయడం, నీటి వసతులు కల్పించడం, వాటితో అనుబంధాలను పెనవేసుకోవడం కొనసాగుతున్నది. నేడు గ్రామాలు, పట్టణాల్లో గార్డెన్స్, పచ్చని చెట్లు, హరిత వనాలు, గడ్డి మైదానాలు, అటవీ ప్రాంతాల్లో ఊర పిచ్చుకలకు ఆవాస వాతావరణం కల్పించాలనే ప్రయత్నాలు చేయడం జరగాలి.



ఊర పిచ్చుకల ఆవాసాలను కాపాడుదాం:
ఆధునిక విచక్షణారహిత ఆలోచనలు కలిగిన మానవ సమాజంలో జీవావరణం, జీవవైవిధ్యాలకు తీవ్ర విఘాతం కలగడంతో పక్షులు, చిత్ర జంతువుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్నది. విమాన కదలికలు, ఆకాశంలో పతంగుల నాట్యాలు, సెల్ టవర్స్ వికిరణాలు, యంత్ర వాహన రణగొణ ధ్వనులు, పర్యావరణ కాలుష్యం, పక్షుల వేటగాళ్లు, పక్షుల అక్రమ రవాణా, అడవుల నరికివేత, మానవుల ఆధునిక జీవనశైలి, పక్షులకు ఆహారం వేయకపోవడం లాంటి కార్యాలతో జీవుల మనుగడ ప్రమాదంలో పడుతున్నది. మగ పిచ్చుకల ఆకారం ఆడ పిచ్చుకల కన్న పెద్దగా ఉండడం, మగ పిచ్చుకలు గూడు కట్టి ఆడ పిచ్చుకలను ఆహ్వానించడం లాంటి అబ్బుర పడే సన్నివేశాలు చూస్తుంటాం.

వృక్షశాస్త్ర వర్ణన ప్రకారం పిచ్చుకలను శాస్త్రీయంగా 'పస్సరిడే' కుటుంబంగా, ఊర పిచ్చుకలను 'పస్సెర్ డొనెస్టికా' ఉపజాతిగా వర్గీకరిస్తారు. పిచ్చుకల ఆవాస ప్రాంతాలను కాపాడుతూ, వాటి ఆరోగ్యకర జీవనాలకు ఊపిరి పోద్దాం.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

## భలే పవర్‌ఫుల్..
# కొండపిండి ఆకు

మన ప్రకృతిలో అపారమైన ఔషధ గుణాలున్న మొక్కలు ఉన్నాయి. వాటిలో కొండపిండి ఆకు ఒకటి. "కోటి రూపాయలు ఇచ్చినా కూడా ఇది దొరకదు" అని పెద్దలు ఈ మొక్క విలువను వివరించారు. ఈ సాధారణ మొక్కను కొండపిండి మొక్క అని కూడా పిలుస్తారు. దీని ఆకులు చిన్నవిగా, తెల్లని పువ్వులతో ఉంటాయి. ఈ మొక్క మానవాళికి అనేక రకాలుగా ఉపయోగపడుతుందని, భారతీయ మూలికా శాస్త్రం దీనిని అమూల్యమైనదిగా పరిగణిస్తుందని నిపుణులు పేర్కొన్నారు.



కిడ్నీ సమస్యలకు దివ్య ఔషధం: కొండపిండి ఆకు ప్రధానంగా కిడ్నీ సంబంధిత సమస్యలకు ఒక అద్భుతమైన పరిష్కారం. కిడ్నీలో రాళ్లతో బాధపడేవారికి ఇది సంజీవిని లాంటిది.

పచ్చి ఆకుల వినియోగం: కొండపిండి ఆకులను శుభ్రం చేసి, గుప్పెడు పచ్చి ఆకులను ప్రతిరోజు ఉదయాన్నే పరగడుపున నమిలి తినడం వల్ల కేవలం మూడు నుండి నాలుగు రోజుల్లో కిడ్నీలోని రాళ్లు పగిలిపోయి, మూత్రం ద్వారా తెలియకుండానే బయటకు వెళ్లిపోతాయి. ఇది కొండలను కూడా పిండి చేయగల శక్తి ఈ ఆకుకు ఉందని పెద్దలు అనుభవపూర్వకంగా వాడి చెప్పారు.

కషాయం తయారీ: పచ్చి ఆకులు తినలేని వారు గుప్పెడు లేదా రెండు గుప్పెళ్ళ ఆకులను తీసుకుని, ఒక గ్లాసు నీటిలో వేసి సగం గ్లాసు అయ్యేవరకు మరిగించాలి. ఈ కషాయాన్ని వడకట్టి, ప్రతిరోజు ఉదయాన్నే పరగడుపున సేవించాలి. మూడు రోజుల పాటు ఇలా చేయడం వల్ల కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయి. కిడ్నీకి సంబంధించిన ఇన్ఫెక్షన్లు కూడా దీని ద్వారా తగ్గుతాయి.


జీర్ణ సంబంధిత ప్రయోజనాలు: కొండపిండి ఆకు జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది. గ్యాస్ట్రిక్ సమస్యలు, కడుపులో పూత, పేగుపూత, జీర్ణశక్తి మందగించడం, మలబద్ధకం వంటి సమస్యలకు ఇది ఎంతో ఉపకారి.


పొడి రూపంలో వినియోగం: కొండపిండి ఆకులు, పూలు, కాండాన్ని సేకరించి, వాటిని నేరుగా ఎండలో కాకుండా నీడలో ఆరబెట్టాలి. సుమారు వారం రోజులు ఆరిన తర్వాత, వాటిని రోలు లేదా కలవంలో వేసి బాగా దంచి పొడి చేయాలి. మిక్సీని ఉపయోగించకూడదని సూచించారు. ఈ పొడిని ప్రతిరోజు ఉదయాన్నే ఒక స్పూన్ మోతాదులో గోరువెచ్చని నీటిలో కలిపి పరగడుపున సేవించాలి. ప్రత్యామ్నాయంగా, రాత్రి పడుకునే ముందు భోజనం చేసిన ఒక గంట తర్వాత ఒక గ్లాసు వేడి నీటిలో ఒక స్పూన్ పొడి కలిపి తాగవచ్చు. ఈ పద్ధతిని అనుసరించడం వల్ల మలబద్ధకం తగ్గి, కడుపు పూర్తిగా శుభ్రపడుతుంది. పేగుల్లో పేరుకుపోయిన వ్యర్థాలు తొలగిపోయి, జీర్ణశక్తి మెరుగుపడుతుంది. కొండపిండి ఆకు అనేది ప్రకృతి మనకు ప్రసాదించిన ఒక గొప్ప సంజీవిని వంటి మొక్క. దీని ప్రయోజనాలు అనేకమందికి తెలియకపోవడం వల్ల చిన్న చిన్న ఆరోగ్య సమస్యలకు కూడా హాస్పిటళ్లకు వెళ్లి వేలకు వేలు ఖర్చు చేసుకుంటున్నారు. ఈ మొక్కను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఖర్చు లేకుండానే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

# ఉగాది రోజు రికార్డుస్థాయిలో పతనం..

## రూ.7 వేలకుపైగా తగ్గిన బంగారం ధర.. తులం ఎంతంటే..?

**బంగారం, వెండి ధరలు రోజు రోజుకు భారీగా పతనం అవుతున్నాయి. రికార్డు స్థాయిలో దిగి వస్తున్నాయి. ఒకప్పుడు తులం బంగారం ధర రూ.2 లక్షల వరకు వెళ్లగా..ఇప్పుడు రికార్డ్ స్థాయిలో తగ్గింపుతో నమోదవుతోంది. అలాగే వెండి కూడా కిలోకు ఏకంగా 4 లక్షలకు వెళ్లగా ఇప్పుడు భారీ స్థాయిలో దిగి వస్తోంది. మార్చి 19న రికార్డు స్థాయిలో ధర తగ్గింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై ఏకంగా 7,140 రూపాయలు తగ్గింది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాములపై 6500 రూపాయల వరకు దిగి వచ్చింది.**





ధర తగ్గిన తర్వాత 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,50,280 రూపాయలు ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 1,37,750 వద్ద కొనసాగుతోంది. ఇలా రోజురోజుకు భారీ స్థాయిలో దిగి రావడం, అది కూడా ఉగాది పండగ సమయంలో తగ్గిపోవడం మహిళలకు శుభవార్తేనని చెప్పాలి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 1,50,280 రూపాయలు ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర 1,37,750 రూపాయల వద్ద ట్రేడవుతోంది. ఇక కిలో వెండి ధర 2,65,000 రూపాయల వద్ద ఉంది. ఇతర ప్రాంతాల్లో మరీ తక్కువగా ఉంది. కిలోకు 2,60,000 వద్ద కొనసాగుతోంది. అంటే హైదరాబాద్, కేరళ, చెన్నై నగరాల్లో తప్ప ఇతర నగరాల్లో ఈ ధర కొనసాగుతోంది. మన తెలుగు సంప్రదాయం ప్రకారం ఉగాది పండుగ నాడు బంగారం లేదా వెండి వస్తువులను కొనుగోలు చేయడం అత్యంత శుభప్రదమని భావిస్తారు. కొత్త ఏడాదిలో పసిడిని ఇంటికి తెచ్చుకుంటే ఏడాది పొడవునా లక్ష్మీదేవి కటాక్షం ఉంటుందని, ఆర్థికంగా కలిసి వస్తుందని నమ్మకం. దీంతో ధరలు భారీ స్థాయిలో దిగి రావడం శుభ పరిణామం.




## హెచ్‌డీఎఫ్‌సీ ఛైర్మన్
# అనూహ్య రాజీనామా..
## 9 శాతం కుంగిన షేర్లు




హెచ్‌డీఎఫ్‌సీ పార్ట్ టైం ఛైర్మన్, స్వతంత్ర డైరెక్టర్ అయిన అతాను చక్రబర్తి అనూహ్య రాజీనామాతో ఆ బ్యాంక్ షేర్లు భారీగా కుంగాయి. గురువారం నాటి ట్రేడింగ్‌లో ఒక దశలో 9 శాతం మేర పతనమయ్యాయి. బ్యాంక్ నిఫ్టీ 3 శాతం మేర పడిపోయింది. బ్యాంకులో గత రెండేళ్లలో జరిగిన కొన్ని సంఘటనలు, ధోరణులను అంగీకరించ లేకపోతున్నానని అతాను వెల్లడించడం ప్రభావం చూపిస్తోంది. "ఆయన నిర్దిష్ట కారణం మాత్రం వెల్లడించలేదు. విశ్వసనీయమైన చర్యలు తీసుకునేవరకు ఇప్పుడు ఏర్పడిన అభిప్రాయమే ప్రభావం చూపిస్తుంది" అని జేపీమోర్గాన్ విశ్లేషకులు అనుజ్ సింగ్లా పేర్కొన్నారు. తాజా పరిణామాలతో దేశంలోనే అతిపెద్ద ప్రైవేటు బ్యాంకులో మదుపర్ల సంపద లక్ష కోట్లకు పైగా తుడిచిపెట్టుకుపోయింది.



**పెద్ద సమస్యలేవీ లేవు.. కేకీ మిస్త్రీ**

చక్రబర్తి రాజీనామా తక్షణం అమల్లోకి రావడంతో కేకీ మిస్త్రీని మధ్యంతర పార్ట్ టైం ఛైర్మన్‌గా బ్యాంకు నియమించింది. "ఈ రాజీనామా వెనక బ్యాంక్‌లో ఎలాంటి తీర్చలేని సమస్యలు లేవు. చిన్న అంశాలపై అభిప్రాయ భేదాలు వస్తుంటాయి. అవి సాధారణమే తప్ప, ఆందోళన కలిగించేవి కావు" అని ఇన్వెస్టర్ కాల్‌లో మిస్త్రీ భరోసా ఇచ్చారు. తన రాజీనామా లేఖలో లేవనెత్తిన ఆందోళనలపై చక్రబర్తి నుంచి బోర్డ్‌కు పూర్తి వివ రాలు అందలేదని పేర్కొ న్నారు. బ్యాంకుపై మదుపర్ల విశ్వాసాన్ని బలోపేతం చేసేలా చర్యలు తీసుకుంటామని హెచ్‌డీఎఫ్‌సీ సీఈఓ శశిధర్ జగదీషన్ వాటాదారులతో వెల్లడించారు.

**ఆర్‌బీఐ ఏమందంటే..?**
హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో చోటుచేసుకుంటున్న తాజా పరిణామాలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పందించింది. బ్యాంక్ గవర్నెన్స్‌కు సంబంధించి ఎలాంటి తీవ్రమైన ఆందోళనలు లేవని పేర్కొంది. బ్యాంక్ వద్ద తగినంత మూలధనం ఉందని, దాని ఆర్థిక స్థితి సంతృప్తికరంగా ఉందని తెలిపింది.

# ఉగాది నూతన ఆలోచనలకు దిక్సూచి

ప్రకృతి సైతం పులకరించిపోయే తెలుగు నూతన సంవత్సరాది
ప్రజలందరికీ జీవితాల్లో మధురమైన జ్ఞాపకాల మరుమల్లి
ఎన్నో కొత్త ఆశలకు పునాదివేసే దిక్సూచి
గడచిన కాలపు అనుభవాల పాలిట కల్పవల్లి
నూతన ఆలోచనలకు ఆజ్యం పోసే మైత్రి
చిన్నచిన్నగా చిగురించే లేలేత వృక్ష సంపదకు మైథిలి
ఆకు రాల్చే కాలమనే అంతుచిక్కని మజిలీ
పరాభావ నామ సంవత్సరపు పలకరింపుల ఆనందపుకేళి
ఒక్కరి ప్రతి ఒక్కరి గుండెల్లో చెదరని అనుభూతి
పంచాంగ శ్రవణపు విషయాల పట్ల ఆసక్తి
భవిష్యత్తుకై చేసే పోరాటాల నేర్పరి
షడ్రుచుల గుణగణాలను తెలియజేసే ఘన కీర్తి
ఆరు రుచుల స్వభావాల వలె తోటి వారిని అర్థం చేసుకునే
నడవాలని నీతి
ప్రతి అవరోధాన్ని సైతం అవకాశంగా మలుచుకోవాలని చాటి చెప్పే



విలక్షణమైన సంస్కృతి
ఉగాది నూతన ఆలోచనలకు నాంది నిశితంగా గమనిస్తే ఈ ఉగాది
నీకు ఆత్మవిశ్వాసపు బాటసారి
నిర్దేశించుకున్న లక్ష్యాల పాలిట మార్గదర్శి
సాధించే ఆశయాల పట్ల కార్యాచరణ చేసే వినూత్న నిర్దేశి
గతంలో పొందిన ఓటమి తాలూకా గుణపాఠాల గని
తిరిగి మొక్కవోని దీక్షతో ముందుకు నడిపించే ధీశాలి
చెడు అలవాట్లను పాతరవేసేలా ప్రోత్సహించే సహనశీలి మంచి
అలవాట్లను స్వాగతించమని చెప్పే అమృతమూర్తి అనుకున్న మంచికే
ఆచరణ తప్పక కావాలనే స్నేహశీలి అదమరిస్తే ఎక్కడి గొంగలి అక్కడే
అనిచెప్పే ప్రతినిధి ఆదాయ,వ్యయాలకు ఆగంకాకుండా ఉండే గుండె
నిబ్బరం రాజ్యపూజ్యం, అవమానాలకు అదరకుండా
ఉండే ధైర్యం ప్రతి ఒక్కరికి ఉండాల్సిన నైజం.



**-వంశీకృష్ణ గౌడ్ బండి**
**రంగయ్యపల్లి, రేగొండ**
**జయశంకర్ భూపాలపల్లి జిల్లా**
**9550837962**

# భక్తి శ్రద్ధలతో ఉగాది

## షడ్రుచులను ఆస్వాదించిన ప్రజలు



**వికారాబాద్, మార్చి 19(నినాదం ):** జిల్లా ప్రజలు తెలుగు నూతన సంవత్సరం ఉగాదిని గురువారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకు న్నారు. షడ్రులను ఆస్వాదించారు. సాయంత్రం దేవాలయాల వద్ద వేదం పండితులు రాశుల వారిగా పంచాంగా ఫలాలను వినిపించారు. రైతులు తెల్లవారు జామున పొలాలకు వెళ్ళి వ్యవసాయ భూమికి దూప దీప నైవేద్యంతో భక్తి శ్రద్ధలతో భూమి పూజ చేశారు. పుష్కలంగా పంటలు పండాలని దాన్యారాశులతో ఇల్లు నిండాలని కోరుకున్నారు. కొన్ని గ్రామాల్లో సాంప్రదాయ క్రీడలు తాడు లాగడం, తదితర క్రీడాలను ఆడారు. సందడి చేశారు. దేవాలయా యాల్లో భజన భక్తులు భజన కార్యక్ర మాలను నిర్వహించారు. అనంతరం పంచాగాశ్రావణంతో పండగను ఆస్వాదించారు. వికారాబాద్ పట్టణంతో పాటు ఆయా పట్టణాల లో ఉచితంగా పచ్చడని వితరణ చేసి భక్తిని చాటుకున్నారు.







## శంకర్‌పల్లి వయా గంగ్యాడ మీదుగా

# వికారాబాద్ బస్సు సర్వీసు ప్రారంభం

**వికారాబాద్, మార్చి 19(నినాదం)** జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం గంగ్యాడ మీదుగా శంకర్ పల్లి, వికారాబాద్ రాకపోకలు సాగించేసందుకు ఆర్టీసీ ఉగాది సందర్భంగా బస్సు సర్వీసును పునరుద్ధరిం చారు. ఈ సందర్భం గా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ళ నియోజకవర్గం ఇంచార్జీ పమేన భీంభరత్ బస్సు సర్వీసును స్థానిక నాయకులతో కలిసి ప్రారభించారు. ఈ బస్సు సర్వీసుతో పూలపల్లి, నారెగుడ, గంగ్యాడ, అంతప్ప గూడ గేట్, సంకేపల్లి పర్వేద, ప్రాంత ప్రజలకు అదనంగా బస్సు సౌకర్యం ఏర్పడుతుంది. ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు సర్పంచుల విజ్ఞప్తి చేయడంతో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి నూతన బస్సు సౌకర్యాన్ని ప్రారంభించడం జరిగింది. కరోనా పరిస్థితి లో ఈ ప్రాంతంలో బస్సు సర్వీసును రద్దు చేశారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల ప్రజలు రావుకపోకలకు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న ఇటీవల నూతన సర్పంచులుగా ఎన్నికైన వారు నాయకుడు భీమ్ భరత్ దృష్టికి తీసుకురావ డంతో బస్సు సర్వీసును పునరుద్ధరించారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకొని మంచి ఫలితాలు వచ్చినట్లయితే ఈ ప్రాంతంలో మరిన్ని సర్వీసులను అందుబాటు లోకి తెస్తామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, గంగ్యాడ సర్పంచ్ దోసాడ మల్లేశం, పూలపల్లి సర్పంచ్ ఎలిమెల భాగ్యలక్షి , మహేందర్ రెడ్డి, నారేగూడ సర్పంచ్ వెల్పర్తి దీపికా,దశ రథ్ పులిమామిడి సర్పంచ్ దాన నర్సింలు చేవెళ్ల నియోజకవర్గం అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ నాయకులుభానూరి ఉపేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు గణపురం ప్రసాద్, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి,ఉప సర్పంచులు హరీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్‌లో వైభవంగా ఉగాది వేడుకలు

## ముఖ్య అతిథులుగా శంకర్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్





**జవహర్ నగర్, మార్చి 19 (నినాదం):** జవహర్ నగర్ లో ఉగాది వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లోని బీరప్ప దేవాలయంలో కురుమ సాంఘిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం పచ్చడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జవహర్ నగర్ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ లు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ నూతన ఏడాదిలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉగాది సందర్భంగా జవహర్ నగర్ లో ప్రజలంతా ఆనందంగా పంచాంగ శ్రవణం వింటూ, కలిసికట్టుగా ఉంటూ, జవహర్ నగర్ అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహనీ యుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు సురేందర్, ఐలయ్య, మీనయ్య, సునీత, సాయి కృష్ణ, కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## హరిదాసు మండపంలో

# పంచాంగ శ్రవణం

**అల్వాల్, మార్చి 19 (నినాదం)**



అల్వాల్ హరిదాస మండపంలో పంచాంగ శ్రవణం వేద పండితుల కొగంటి వేణుగోపాల్ కృష్ణమాచార్యులు చేత గావించారు ఉగాది రోజున పంచాంగం శ్రవణం ప్రాచీన ఆచారమని పండితులు చెప్తుం టారు పంచాంగం అనేది అతిథి వారము నక్షత్రం యోగము కరణం వంటి ఐదు అంశాలను వివరిస్తుంది పంచాంగ శ్రవణం ద్వారా ఆ సంవత్సరంలో ఆర్థిక పరిస్థితులు వర్షపాతం రాజకీయ స్థితిగతులు సామాజిక శాంతి వంటి అంశాలపై అవగాహన లభిస్తుంది. ఈ కార్యక్రమంలో బొంగు నర్సింగరావు కుటుంబ సభ్యులు ప్రెసిడెంట్ కందికట్ల సుదర్శన్ రెడ్డి, అరంకుశ మాధవ్, రామచంద్రరావు, నిమ్మ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే మాతృమూర్తి జన్మదిన వేడుకలు

**అల్వాల్, మార్చి 19 (నినాదం)** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వ కంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కల గాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఉగాది పండుగ తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయా లకు ప్రతీక అని పేర్కొన్నారు. ఉగాది పచ్చడి లాగే జీవితం కూడా అన్ని రుచులతో నిండుకుని సంతోషంగా కొనసాగాలని కోరుకున్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాతృమూర్తి శ్రీమతి మర్రి అరుంధతి జన్మదినాన్ని పురస్కరించుకుని నాయకులు, శ్రేణులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమెకు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు, ఆనందసంతోషాలు కలగాలని కోరుతూ పుష్ప గుచ్ఛం అందజేశారు.నాయకులు మాట్లాడుతూ, ప్రజాసేవలో ఎమ్మెల్యే కుటుంబం చూపుతున్న నిబద్ధత ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్య త్తులో కూడా ప్రజలకు మరింత సేవ అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.



## వాడ వాడల

# ఉగాది పండుగ సంబరాలు

**అల్వాల్, మార్చి 19 (నినాదం)** శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉగాది పండుగ పురస్కరిం చుకొని తెలుగు నూతన సంవత్సర రోజున భక్తులు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. శ్రీ పరాభవ నామ సంవత్సర ము లో తెలంగాణ ప్రజలం దరూ సుఖ సంతోషంతో మెలగాలని అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వ హించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అర్చకులు రఘు పంతులు, వంశీ పంతులు, సిబ్బంది శ్రీకాంత్, స్వామి ,రాజు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి ఉత్సవాల తేదీలు ఖరారు

## నిర్వహణ కొరకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం







### పాల్గొన్న పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

**పటాన్చెరు/ మార్చి 19, (నినాదం)** తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రానున్న శ్రీరామ నవమి ఉత్సవాల తేదీల ఖరారు మరియు నిర్వహణ కొరకు జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని శ్రీ కోదండ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ , పలువురు నాయకులు పాల్గొన్నారు. వేద పండితులు, పట్టణ కుల సంఘాల పెద్దలతో చర్చించిన అనంతరం శ్రీ రామనవమి ఉత్సవాలను ఈ నెల మార్చి 25వ తేదీ నుండి 29వ తేదీ వరకు శ్రీ రామనవమి ఉత్సవా లను ఘనంగా నిర్వహించాలని నిశ్చయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి , పటాన్చె రువు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గార్లు ప్రజ లందరికీ శ్రీ పరాభవనామ సంవత్సర ఉగాది శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ ,జేఏసీ అశోక్ ,ఆల్విన్ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ ,కర్నె లక్ష్మయ్య , పృధ్విరాజ్ , రాము , టింకు , కార్ రాజు, గోలి మల్లేష్ అఫ్జల్ ,పటాన్చెరు పట్టణ కుల సంఘాల పెద్దలు తదిత రులు పాల్గొన్నారు.



## రాయపోల్ మండలం రామారంలో

# అభివృద్ధి పనులకు శుభారంభం

**దుబ్బాక మార్చి 19( నినాదం)** రాయపోల్ మండలం పరిధిలోని రామారం గ్రామంలో అభివృద్ధి పనులకు ఘనంగా శ్రీకారం చుట్టారు. గ్రామాభి వృద్ధి కోసం NRGES నిధుల ద్వారా మంజూరైన రూ.10 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి పట్ల కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ప్రజల అవ సరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్ర మాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ,రామారం సర్పంచ్ ఊషిగారి స్వామి, మాజీ సర్పంచ్ హన్మంతు, వంజరి చంద్రం, చాకలి నర్సింలు, ఎలుక నాగులు, బక్కోల్ల నర్సింలు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్య క్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎంపీ నిధులు మంజూరు

## హర్షం వ్యక్తం చేసిన నాయకులు

**వికారాబాద్, మార్చి 19 (నినాదం)** చేవెళ్ళ ఎం పి కొండ విశ్వేశ్వర్ రెడ్డి నిధులు 1.30 కోట్ల రూపాయలను మంజూరీ చేసినట్లు బీజేపీ నియోజకవర్గం ఇంచార్జీ కె ఎస్ రత్నం గురువారం తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం, ఎం పి ల్యాడ్స్ ద్వారా ఈ నిధులు మంజురైనట్లు ఆయన తెలిపారు. ఈ తరుణాన్ని పార్టీ నాయకులతో కలిసి పంచుకున్నారు. త్వరలో ఈ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. మండలానికి నిధులు మంజూరీ చేసినందుకు గాను పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఉగాది కానుకగా భావిస్తున్నామని వారు అన్నారు. ఈ కార్య క్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చంద్రకాంత్, జిల్లా నాయకుడు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు ప్రభాకర్ రెడ్డి, గాలయ్య, నర్సింలు, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

## ఘనంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాతృమూర్తి జన్మదిన వేడుకలు





**మల్కాజిగిరి, మార్చి 19(నినాదం)** శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మర్యాదపూ ర్వకంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలియ జేశారు. కొత్త సంవత్సరంలో ప్రజ లందరికీ సుఖసంతోషాలు, ఆయురారో గ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఉగాది పచ్చడి లాగే జీవితం కూడా అన్ని రుచులతో నిండుకుని సంతోషంగా కొనసా గాలని కోరుకున్నట్లు తెలిపారు.

**ఘనంగా ఎమ్మెల్యే మాతృమూర్తి మర్రి అరుందతి జన్మదినదినోత్సవ వేడుకలు**


ఎమ్మెల్యే మాతృమూర్తి మర్రి అరుంధతి జన్మదినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, శ్రేయోభిలాషులు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమెకు దీర్ఘాయుష్షు, ఆయురారోగ్యాలు, ఆనందసంతోషాలు కలగాలని కోరుతూ పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజాసే వలో ఎమ్మెల్యే కుటుంబం చూపుతున్న నిబద్ధత ప్రశంసనీయమని, భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత సేవ అందించా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రభాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పోతగాని గోపాల్ గౌడ్

**కాప్రా, మార్చి 19 ( నినాదం ) :**



ఉప్పల్ మాజీ శాసనసభ్యులు డా.ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ జన్మ దినాన్ని పురస్కరించుకొని వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి, సీనియర్ నాయకులు రాజిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, గంధమళ్ళ గోపి, రమేష్, సురేందర్, వేణుజిపాల్, శ్రీనివాస్ యాదవ్, మోర నర్సింహా రెడ్డి, ఉప్పలయ్య, చారీ, నవీన్, చింటూ, క్రాంతి కుమార్, మంజులవాణి, అరుణ, కళావతి లావణ్య, పార్వతి, దీపిక మరియు డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు ఆలయ ఈవోగా అంజన రెడ్డి

**మల్యాల, మార్చి 19( నినాదం):** జగిత్యాల జిల్లా మల్యాల మండలం లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టు ఆలయ ఈవోగా ఎస్ అంజనా రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ కార్యాలయం ఉత్తర్వుల మేరకు కార్య నిర్వహణ అధికారిగా బాధ్యతలు చేపట్టగా ఇంతకుముందు ఇన్చార్జి ఈవోగా వేములవాడ ఈవో రమాదేవి ఇక్కడ పనిచేశారు.





# పంచాంగ శ్రవణంలో పాల్గొన్న మంత్రి పొన్నం

## ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలి..
## రాష్ట్ర ప్రజలకి ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

**హుస్నాబాద్ మార్చి 19(నినాదం):** హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శ్రీ పరభావ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా పంచాంగ శ్రవణము పూజా కార్యక్రమం మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీ పరాభవ నామ నూతన తెలుగు సంవత్సర ఉగాది శుభాకాంక్షలు ప్రజలకు తెలియజేశారు. ఉగాది పర్వదినం అందరికీ శుభం జరగాలని పరాభవం అంటే ఆందోళన ఏమీ లేదు శివపార్వతులు అమ్మవారి ఆశీర్వాదం ఎప్పటికి ఉంటుంది అందరం కోపాన్ని అహాన్ని అహంకారాన్ని ఆక్రశాన్ని ఇతరుల మీద ఈర్ష అసూయ తొలగించేతే అందరం సంతోషంగా ఉంటామని నాకు కూడా కోపం రాకుండా భగవంతుని కోరుకుంటున్నానని నియోజకవర్గ అభివృద్ధి ప్రజల సంక్షేమం ఎలాంటి ఆటంకాలు లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజలకు అంతా మంచి జరగాలని అందులో హుస్నాబాద్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని రాజకీయాలకు అతీతంగా ప్రతిపక్ష నాయకులు కూడా అభివృద్ధికి సహకరించాలని గ్రామాలు అభివృద్ధి చేసుకుందామని హుస్నాబాద్ లో దేవాలయాల అభివృద్ధి చేసుకునే కార్యక్రమం కొనసాగుతుంది అని ఉగాది షడ్రుచుల పచ్చడి మాదిరి అందరి జీవితాల్లో తీపి చేదు పులుపు వగరు ఉండాలని అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి వైస్ చైర్మన్ చిత్తారి పద్మ కౌన్సిలర్లు మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి వైస్ చైర్మన్ బంకచందు సర్పంచులు ఇతర ముఖ్య నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా గ్యాస్ సిలిండర్ల సరఫరా

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**గద్వాల బ్యూరో మార్చి 19( నినాదం)**

ఎల్పిజి గ్యాస్ సిలిండర్ల పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా మార్చడానికి, వినియోగదారుల భద్రతను పటిష్టం చేయడానికి ప్రభుత్వం, గ్యాస్ కంపెనీలు కొన్ని కీలక మార్పులు, నిబంధనలను అమలు చేస్తున్నాయని, వినియోగదారులు వీటిని గమనించి సహకరించవలసిందిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు వినియోగదారులకు సరిపోయేటన్ని ఉన్నాయని, ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఒకసారి గ్యాస్ రీఫిల్ బుకింగ్ చేసుకున్న తర్వాత, తదుపరి సిలిండర్ కోసం బుక్ చేయడానికి కనీసం 45 రోజుల గడువు పాటించాలన్నారు. ఈ కాల పరిమితిలోపు బుకింగ్ చేయడానికి అనుమతి ఉండదన్నారు. 45 రోజుల వరకు ఒక్క సిలిండర్ ను పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

వినియోగదారులు తమ గ్యాస్ కనెక్షన్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ నుంచి మాత్రమే బుకింగ్ చేయాలని పేర్కొన్నారు. ఇతర నంబర్ల నుంచి చేసే బుకింగ్‌లు పరిగణనలోకి తీసుకోబడవని, ఒకవేళ ఫోన్ నంబర్ మారినట్లయితే, వెంటనే మీ గ్యాస్ ఏజెన్సీని సంప్రదించి అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. ఆయా కంపెనీల వారీగా గ్యాస్ సిలిండర్ లను బుకింగ్ చేసుకోవడానికి ఇండియన్: 7718955555, హెచ్ పి గ్యాస్ : 9222201122, భారత్ గ్యాస్ : 7715012345 ఫోన్ నంబర్లకు కాల్ చేసి బుక్ చేసుకోవచ్చన్నారు. సిలిండర్



డెలివరీ సమయంలో మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటిపి నంబర్ ను డెలివరీ సిబ్బందికి తెలియజేసిన తర్వాతే సిలిండర్ ఇస్తారన్నారు. వినియోగదారులు రశీదుపై ఉన్న ధరను మాత్రమే డెలివరీ సిబ్బందికి చెల్లించాలన్నారు. అదనపు రుసుములు అడిగితే ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహసిల్దార్ 90103 10309 నంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. గ్యాస్ లీకేజీ లేదా ఇతర ప్రమాద సమయాల్లో వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1906 కు సమాచారం అందించాలన్నారు. వినియోగదారులు ఈ నియమాలను పాటిస్తూ, సురక్షితమైన మరియు సులభతరమైన సేవలను పొందవలసిందిగా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# విశ్వసనీయతకు గుర్తింపు!

## అవమానాలు...వేధింపులు తప్పుడు కేసులు
## విశేష కృషికి.. ప్రతిభకు పట్టం కట్టిన కాంగ్రెస్.
## జిల్లా స్పోక్ పర్సన్ గా బచ్చలకూరి నాగరాజు...!

**పాలేరు మార్చి 19( నినాదం)**

పార్టీ అధికారంలో లేకున్నా.అధికార పార్టీ వేధింపులు.తప్పుడు కేసులు.అనేక ఉద్యమాలు.పాలకులు, అధికారుల అవమానాలు.తట్టుకుని పార్టీ బలోపేతం కోసం విశేష కృషి చేసి.గుర్తించిన కాంగ్రెస్ పార్టీ ప్రతిభ కు పట్టం కడుతూ.జిల్లా కమిటీలో,గుర్తింపునిచ్చింది నేలకొండపల్లి మండలం లోని కోరట్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు ను కాంగ్రెస్ అధిష్టానం జిల్లా అధికార ప్రతినిధి గా నియమించింది.గత పదేళ్లలో అప్పటి అధికార పార్టీ ఎన్నో కేసులు బనాయించింది. అక్రమాలను ప్రశ్నించినందుకు వేధింపులకు పాల్పడ్డారు. పార్టీని వీడి.అధికార పార్టీలో చేరాలని ఒత్తిళ్లు చేశారు.అనేక చోట్ల అవమానాలు చేశారు.కానీ కాంగ్రెస్ జెండా ను వదిలేదని హెచ్చరిస్తూ.పార్టీ బలోపేతం కోసం విశేషంగా కృషి చేశారు.అక్రమ కేసులను వ్యతిరేకిస్తూ ఆయన ఆనుచరులు పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా లు నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోరం నిరంతరం పార్టీ తరుపున పని చేశారు. పదేళ్లలో అనేక ఇబ్బందులు పడినప్పటికీ కాంగ్రెస్



పార్టీని వీడలేదు. రాజకీయాలలో ఎలాంటి మచ్చ లేకుండా,నిస్వార్ధ రాజకీయాలు చేస్తూ పార్టీ అధిష్టానం గుర్తించేలా పని చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కమిటీలో స్పోక్ పర్సన్ గా నియమించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు మాట్లాడారు.పార్టీ తనపై మరింత బాధ్యత ను పెట్టిందని అన్నారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు తెలిపారు. తన నియామకం కు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నాగరాజు నియామకం పట్ల కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతులు అంజిని, మట్టా దుర్గాప్రసాద్ జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, రాయపూడి రోహిత్ తదితరులు హర్షం ప్రకటించారు.

# రంజాన్ పండుగకు ప్రభుత్వం కానుకలు

## పంపిణీ చేసిన సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి మార్చి 19 (నినాదం)**

కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ సిద్ధాంతాలతో అన్ని మతాలు, కులాలను సమానంగా గౌరవించే పార్టీ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం ధర్మపురి పట్టణంలోని ఎస్‌హెచ్ గార్డెన్‌లో నిర్వహించిన తోఫా పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ముస్లిం పేదలకు రంజాన్ తోఫాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో 2050 మందికి తోఫా పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం



కట్టుబడి ఉందని, పేద ముస్లింల అభివృద్ధికి పలు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ధర్మపురి అభివృద్ధికి నిధులు తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రితో చర్చించి ధర్మపురి బస్ డిపో మంజూరుకు ప్రయత్నిస్తామని, పుష్కరాల నాటికి నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని, ముస్లిం సోదర సోదరీమణులకు అనేక పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల లావణ్య, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పెందుర్తి తదితరులు, కౌన్సిలర్లు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పనిచేసే వారికి

# సరైన గౌరవం దక్కుతుంది

## బల్మూరి కి విప్ రావడమే నిదర్శనం: టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి

**జమ్మికుంట, మార్చి 19 (నినాదం)**

కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సరైన సమయంలో సరైన గుర్తింపు లభిస్తుంది అనడానికి ఇదే నిదర్శనమని టిపిసిసి సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి అన్నారు. శాసనమండలి నుండి ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట నరసింగరావుకు ప్రభుత్వం ప్రభుత్వ విప్ గా నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.





ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి విద్యార్థి నాయకుడి నుండి అంచె లంచలుగా ఎదుగుతూ ప్రస్తుతం ఎమ్మెల్సీ గా కొనసాగుతున్న డాక్టర్ బల్మూరి వెంకట్ కు ప్రభుత్వ విప్ రావడం ఆయన నిబద్ధతకు ప్రభుత్వం ఇచ్చిన గౌరవం అని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి నాయకుడికి ఏదో ఒక రోజు సరైన గౌరవం దక్కుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎమ్మెల్సీగా విద్యార్థి సంఘ నాయకుడిగా తన సేవలను అందించిన బల్మూరి ప్రభుత్వ విప్పుగా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తో పాటు పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు మరో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తో పాటు ప్రభుత్వం నియమించిన విప్ లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.



# రంగంలోకి రకుల్

## బ్యాండ్ మేళం అప్డేట్ ఇచ్చిన మేకర్స్

'కోర్ట్' సినిమాతో వెండితెరపై మ్యాజిక్ క్రియేట్ చేసిన క్రేజీ జంట హర్ష రోషన్, శ్రీదేవి.. 'బ్యాండ్ మేళం'తో మరోసారి అలరించేందుకు సిద్ధం అవుతున్నారు. సతీష్ జవ్వాజి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మార్చి 26న థియేటర్లలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉంది. విడుదలకు సమయం దగ్గరపడుతుండటంతో చిత్రబృందం ప్రమోషన్స్‌లో వేగం పెంచింది. దీంతో బ్యాక్ టు బ్యాక్ అప్డేట్స్ ఇస్తూ ప్రేక్షకుల్లోకి మరింత తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు తాజాగా రకుల్ ప్రీత్ సింగ్‌ను రంగంలోకి దించారు మేకర్స్. ఈ సినిమా నుంచి 'ఎక్కడి దొంగలు అక్కడే గప్‌చిప్' లిరికల్ సాంగ్‌ను మార్చి 20 సాయంత్రం 6:06 గంటలకు విడుదల రకుల్ ప్రీత్ సింగ్ రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు మేకర్స్. బ్లాక్ బస్టర్ రచయిత కోన వెంకట్ నిర్మాణ సారథ్యంలో ఈ చిత్రం రూపు దిద్దుకుంది. మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్‌పై కావ్య, శ్రావ్య ఈ మూవీని నిర్మించారు. సతీష్ జవ్వాజీ దర్శకత్వం వహిస్తున్నాడు.



## ప్రతి భారతీయుడు గర్వపడేలా

# 'ధురంధర్-2'

### ఇంటర్నేషనల్ స్వాగ్ అంటూ ఆకాశానికెత్తేసిన ఐకాన్ స్టార్!

బాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రణ్‌వీర్ సింగ్, సెన్సేషనల్ డైరెక్టర్ ఆదిత్య ధర్ కాంబినేషన్‌లో వచ్చిన 'ధురంధర్' గత ఏడాది డిసెంబర్‌లో విడుదలై బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దానికి సీక్వెల్‌గా వచ్చిన 'ధురంధర్–2' అంతకు మించిన రెస్పాన్స్‌తో దూసుకుపోతోంది. మార్చి 18న జరిగిన ప్రీమియర్ షో చూసిన టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, ఈ సినిమాపై ప్రశంసల వర్షం కురిపించారు.





ప్రీమియర్ చూసిన వెంటనే అల్లు అర్జున్ సోషల్ మీడియా వేదికగా తన స్పందనను పంచుకున్నారు. "దేశభక్తి స్వాగ్‌తో ఇప్పుడే ధురంధర్–2 చూశాను. ఈ సినిమా ప్రతి భారతీయుడిని గర్వపడేలా చేసింది. థియేటర్లలో క్లాప్స్ కొట్టే సందర్భాలు ఎన్నో ఉన్నాయి. మాధవన్‌తో పాటు నటీనటులందరూ అద్భుతంగా నటించారు. రణ్‌వీర్ సింగ్ బ్రదర్.. నీలాంటి భిన్నమైన యాక్టర్ మన దేశంలో ఉండటం గర్వకారణం. దర్శకుడు ఆదిత్య ధర్ మరోసారి బ్లాక్ బస్టర్ కొట్టేశాడు. ఇంటర్నేషనల్ స్వాగ్‌తో తీసిన భారతీయ కథ ఇది. జై హింద్!" అంటూ సినిమాను ఆకాశానికెత్తేశారు. అయితే, ఒకవైపు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' భారీ అంచనాల మధ్య విడుదలై సందడి చేస్తోంది. ఇలాంటి సమయంలో అల్లు అర్జున్ తన తోటి టాలీవుడ్ హీరో సినిమా గురించి కాకుండా, బాలీవుడ్ మూవీ 'ధురంధర్–2' చూసి రివ్యూ ఇవ్వడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

NINADAM CINEMA

# నిరుపేదలకు ఉచిత విద్య

మెగాస్టార్ చిరంజీవి మరో బృహత్తర కార్యక్రమానికి ముందడుగు వేయబోతున్నారు. ఇప్పటికే బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ ద్వారా లక్షలాది మంది జీవితాల్లో వెలుగు నింపిన ఆయన.. ఇప్పుడు నిరుపేదలకు ఉచితంగా విద్య అందించడానికి సిద్ధమవుతున్నారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. ఉగాది పర్వదినం సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో చిరంజీవి మాట్లాడుతూ.. ప్రజలే. నన్ను ఇంతటివారిని చేశారు. అలాంటి వారికోసం ఏదో ఒకటి



చేయాలనుకున్నాను. సమయానికి రక్తం దొరక్క ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిసి ఆనాడు బ్లడ్ బ్యాంక్ స్థాపించాను. అక్కడితోనే ఆగిపోవడం నాకిష్టం లేదు. ఇంకా సేవ చేయాలనుంది. నిరుపేద చిన్నారులకు ఉచితంగా విద్య ఎలా అందించాలని ఆలోచిస్తున్నాను. పిల్లలకు మంచి విద్య అందితే ఆ కుటుంబమే బాగుపడుతుందన్నారు.



## మోహన్‌బాబు బర్త్‌డే స్పెషల్

# ప్యారడైజ్ గ్లింప్స్ అవుట్

టాలీవుడ్ హీరో నాని ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం ది ప్యారడైజ్. విలక్షణ నటుడు మోహన్‌బాబు విలన్‌గా యాక్ట్ చేస్తున్నారు. నేడు (మార్చి 19న) ఆయన పుట్టిన రోజు. ఈ సందర్భంగా మేకర్స్ స్పెషల్ వీడియో విడుదల చేశారు. అందులో మోహన్‌బాబు 32 సంవత్సరాల తర్వాత నేను విలన్‌గా యాక్ట్ చేస్తున్నాను. డైరెక్టర్ శ్రీకాంత్ నన్ను మాయ చేశాడు అని పేర్కొన్నారు. ఆయనను షికంజి పాత్ర కోసం ఎలా సన్నద్ధం చేస్తున్నారనేది చూపించారు. చివర్లో మోహన్‌బాబుకు ఎలివేషన్ ఇచ్చాడు శ్రీకాంత్ ఓదెల. ఈ జనరేషన్‌కు మోహన్‌బాబు సర్ అంటే కొంచెం అర్థం కాకపోవచ్చు. కానీ, ప్యారడైజ్‌తో ఆయనేంటో చూపిస్తాం అన్నాడు. అయితే ఈ గ్లింప్స్ నిడివి కేవలం 46 సెకన్లు మాత్రమే కలిగి ఉంది. ఈ సినిమా విషయానికి వస్తే అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని ఎస్వీఎల్ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఈ మూవీ ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# సిద్ధు కొత్త సినిమా ప్రకటన..



టాలీవుడ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ గతేడాది రొమాంటిక్ ఎంటర్‌టైనర్ తెలుసు కదా మూవీతో ప్రేక్షకులను అలరించాడు. నీరజ కోన దర్శకత్వం వహించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫర్వాలేదనిపించింది. ఈ సినిమాలో రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా నటించారు. ఇక కొత్త ఏడాదిలో ఇప్పటివరకు ఏ ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు మన యంగ్ హీరో. తాజాగా ఉగాది సందర్భంగా తన నెక్స్ట్ ప్రాజెక్ట్ అఫీషియల్ అనౌన్స్ చేశారు. కొత్త చిత్రానికి సంబంధించి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈ మూవీకి అనిల్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ ఈవెంట్‌కు నిర్మాత సూర్య దేవర నాగవంశీ కూడా హాజరయ్యారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాలు బ్యానర్స్‌పై నిర్మిస్తున్నారు. ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ఏప్రిల్ నుంచి ప్రారంభం కానుందని వెల్లడించారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787